# సువార్తలు

## నాలుగవ పాఠము

## లూకా సువార్త

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

నేపథ్యము ........ 1

**గ్రంథకర్త** ........ **2**

సాంప్రదాయ అభిప్రాయము ........ 3

వ్యక్తిగత చరిత్ర ........ 5

**వాస్తవిక శ్రోతలు** ........ **8**

థెయొఫిలా ........ 8

విస్తృత శ్రోతలు ........ 10

**సందర్భము** ........ **11**

కాలము ........ 11

ఉద్దేశము ........ 11

ఆకృతి మరియు విషయసూచిక ........ 12

**యేసు యొక్క ఆరంభములు** ........ **13**

జన్మ ప్రకటనలు ........ 13

జననము మరియు బాల్యము ........ 14

యోహాను యేసును గుర్తించడం ........ 16

దేవుని కుమారుని యొక్క ధృవీకరణలు ........ 18

**గలిలయలో యేసు పరిచర్య** ........ **20**

నజరేతులో ప్రసంగము ........ 20

బోధన మరియు అద్భుతాలు ........ 22

బాప్తిస్మమిచ్చు యోహాను ........ 23

బోధనలు మరియు అద్భుతాలు ........ 24

పండ్రెండుగురు అపొస్తలుల సిద్ధపాటు ........ 24

**యెరూషలేముకు యేసు ప్రయాణము** ........ **25**

శిష్యరికపు స్వభావము ........ 26

పెరుగుతున్న వివాదము ........ 28

శిష్యరికపు వెల ........ 29

యేసు యొక్క నిబద్ధత ........ 30

**యెరూషలేము మరియు సమీప ప్రాంతములలో యేసు యొక్క పరిచర్య** ........ **31**

**యేసు సిలువ మరియు పునరుత్థానము** ........ **33**

అప్పగించబడుట, విచారణ, మరియు మరణము ........ 33

పునరుత్థానము మరియు ఆరోహణము ........ 36

ముఖ్య అంశాలు ........ 37

**రక్షణను గూర్చిన వర్ణన** ........ **37**





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**రక్షకునిగా దేవుడు ........................................................................................ 40**

దేవుని శక్తి ........................................................................................ 40

దేవుని ప్రణాళిక ........................................................................................ 41

దేవుని కుమారుడు ........................................................................................ 42

**రక్షించబడిన ప్రజలు ........................................................................................ 43**

ముగింపు ........................................................................................ 47



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# సువార్తలు

నాలుగవ పాఠము

లూకా సువార్త

## ఉపోద్ఘాతము

చాలా సంవత్సరాల క్రితం, తగులబడుచున్న ఆఫీసు భవనములో కొంతమంది చిక్కుకున్నారను విషయము గూర్చి వార్తలు నివేదించాయి. అప్పుడు ఒక యువకుడు దడాలున గదిలోకి ప్రవేశించాడు మరియు రక్షణ కొరకు వారు అతని స్వరమును అనుసరించారు. భవనములో నుండి బ్రదికి బయటపడిన వారు చెప్పిన కథలు ఆ వ్యక్తిని భవనములో స్వచ్ఛందముగా పని చేసే అగ్నిమాపక వ్యక్తిగా వెల్లడించాయి. అతడు తన ప్రాణాలను అగ్నిలో కోల్పోయినప్పటికీ, అకాల మరణము నుండి ఆయన చాలామందిని రక్షించాడు.

ఇతర సువార్త రచయితల కంటే ఎక్కువగా, యేసును రక్షించేవాడిగా లూకా వివరించాడు. మనము దానిని గ్రహించినా గ్రహించకపోయినా, మానవాళి నశించిపోయి నిరాశకు గురైంది, నిస్సహాయంగా మరియు నిరీక్షణలేనిదిగా ఉంది. మనలను భయపెట్టే దేవుని తీర్పు నుండి తప్పించుకొనే మార్గము మనకు లేదు. అయితే యేసు ఆయన జీవితమును వెచ్చించి, మనలను రక్షించడానికి వచ్చాడని లూకా సువార్త మనకు జ్ఞాపకం చేస్తుంది.

*సువార్తలు* అను మన పాఠ్యక్రమములో ఇది నాలుగవ పాఠం, మరియు దీనికి మనము "లూకా సువార్త" అను పేరుపెట్టాము. ఈ పాఠంలో, క్రొత్త నిబంధనలో మూడవ సువార్తను మరింత అర్థవంతంగా ఎలా చదవాలో, మరియు దాని బోధనను మన జీవితాలకు ఎలా అనువర్తించుకోవాలో మనము విశదీకరించుదము.

లూకా సువార్తను మూడు దశలుగా మనము చూద్దాము. మొదట, లూకా సువార్త యొక్క నేపథ్యమును చూద్దాము. రెండవది, దాని నిర్మాణము మరియు విషయసూచికను అన్వేషించుదము. మరియు మూడవది, దానిలోని కొన్ని ముఖ్యమైన అంశములను చూద్దాము. లూకా సువార్త యొక్క నేపథ్యముతో ఆరంభిచుదము.

## నేపథ్యము

దాని గ్రంథకర్తను, వాస్తవిక శ్రోతలను మరియు రచన యొక్క సందర్భము లేదా పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటూ లూకా సువార్త యొక్క నేపథ్యమును అన్వేషించుదము. మొదటిగా గ్రంథకర్తను గూర్చి చూద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు, మరియుఅనేక ఇతర నిధుల కొరకు థర్డ్మ్ మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## గ్రంథకర్త

ప్రారంభము నుండి, లూకా సువార్త రెండు సంపుటములు కలిగిన రచనలో ఒక సంపుటముగా గుర్తించబడిందని మనము ప్రస్తావించాలి. అపొస్తలుల కార్యములు రెండవ సంపుటము. మరియు దీనివలన, లూకా సువార్త గ్రంథకర్తను గూర్చిన ప్రశ్నలు అపొస్తలుల కార్యములు గ్రంథకర్తను గూర్చిన ప్రశ్నలతో ముడిపడి ఉన్నాయి. లూకా 1:1-4లో లూకా సువార్త యొక్క పీఠికను వినండి:

> ఘనతవహించిన థెయొఫిలా, ఆరంభమునుండి కన్నులారచూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరినకార్యములను గూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:1-4).

అపొస్తలుల కార్యములు 1:1-2లోని సారూప్య పీఠికతో దీనిని పోల్చి చూడండి:

> ఓ థెయొఫిలా, యేసు తాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా, ఆజ్ఞాపించిన తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన చేయుటకును బోధించుటకును ఆరంభించిన వాటినన్నిటిని గూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని (అపొస్తలుల కార్యములు 1:1-2).

థెయొఫిలా అను పేరుగల వ్యక్తికి గ్రంథకర్త వ్రాశాడని ఈ రెండు పీఠికలు సూచిస్తున్నాయి. అపొస్తలుల కార్యముల పీఠిక మునుపటి గ్రంథమును గూర్చి ప్రస్తావిస్తుంది. ఆ మునుపటి గ్రంథము లూకా సువార్తయని అనేక మంది పండితులు నిర్ధారించునట్లు ఇది చేసింది.

ఈ రెండు గ్రంథములను ఒకే వ్యక్తి వ్రాశాడని సూచించు మరొక ఆధారము కూడా ఉంది. లూకా సువార్త యొక్క గ్రీకు శైలి అపొస్తలుల కార్యముల గ్రీకు శైలికి సమానంగా ఉంటుంది, కాని ఇతర సువార్తల శైలికి చాలా భిన్నంగా ఉంటుంది. సువార్త యొక్క సార్వజనికత, పరిశుద్ధాత్మ కార్యము, దేవుని చిత్తము మరియు వాక్యము యొక్క అనివార్యమైన శక్తి, మరియు "క్రీస్తు కార్యమును రక్షణ"గా పదేపదే వివరించుట వంటి ఒకే విధమైన అంశాలను గ్రంథాలు ఉద్ఘాటిస్తున్నాయి. కాబట్టి, రెండు గ్రంథాలను ఒకే రచయిత వ్రాశాడని ఊహిస్తే, ఆయన ఎవరైయుంటారు?

మూడవ సువార్త యొక్క గ్రంథకర్తను గూర్చి రెండు దశలుగా మనము పరిశీలించుదము. మొదటిగా, ఈ సువార్త లూకా అను వ్యక్తి ద్వారా వ్రాయబడిందను సాంప్రదాయ అభిప్రాయమును మనము పరిశీలించుదము. మరియు రెండవదిగా, లూకా యొక్క వ్యక్తిగత చరిత్రను అన్వేషించుదము. ఈ సువార్తను లూకా వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయమును మొదటిగా చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సాంప్రదాయ అభిప్రాయము

లూకా సువార్తలో దాని యొక్క రచయితను గూర్చి ప్రస్తావించబడలేదు గనుక ఇది సాంకేతికంగా అనామధేయంగా ఉంది. అయితే ఇది మనలను ఆశ్చర్యపరచకూడదు. దీనిని ఎవరు వ్రాశారో థెయొఫిలాకు తెలుసు, గనుక రచయిత తనను గుర్తించుకొనవలసిన అవసరత లేదు. అయితే, గ్రంథకర్త యొక్క గుర్తింపును గూర్చి అనేక విధమైన సమాచారాలున్నాయి.

మూడవ సువార్తను లూకా వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయమును నిర్ధారించుటకు కనీసం మూడు విధములైన ఆధారాలు ఉన్నాయి. మొదట, క్రొత్త నిబంధన గ్రంథములోని ఇతర భాగములలో గల వ్యాఖ్యలు ఆయన గ్రంథకర్తృత్వమును సూచిస్తున్నాయి.

మూడవ సువార్త యొక్క గ్రంథకర్త తన పరిచర్య యొక్క చివరి సంవత్సరాల్లో పౌలుతో కూడా ఉన్నాడని క్రొత్త నిబంధన సూచిస్తుంది. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములలో, గ్రంథకర్త కొన్నిసార్లు "వారు" అను ప్రథమ పురుషతో మరియు "మనము" అను ఉత్తమ పురుషతో కథను తెలియజెప్పాడు. అపొస్తలుల కార్యములు 27:1-28:16 ఈ ఉత్తమ పురుష కథనముల్లోని చివరి భాగముగా, మరియు ఇది పౌలు రోమా ప్రయాణమును గూర్చి వివరిస్తుంది.

దీనికి అదనముగా, ఈ సమయములో ఆయనకు ఉన్నటువంటి కొంతమంది సహ-పరిచారకులలో లూకా ఒకడు అని పౌలు పత్రికలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, 2 తిమోతి 4:11లో, పౌలు యొక్క మరణము సమీపిస్తున్నప్పుడు, "లూకా మాత్రమే నా యొద్ద ఉన్నాడు" అని పౌలు తిమోతికి చెప్పాడు. లూకా మూడవ సువార్త మరియు అపొస్తలుల కార్యములను వ్రాశాడని ఈ విధమైన సమాచారము రుజువు చేయదు, కాని ఒక బలమైన అవకాశమును మాత్రం ఇస్తుంది.

రెండవది, లూకాయే రచయిత అని లూకా సువార్త యొక్క ఆరంభ ప్రతులు సూచిస్తున్నాయి.

> ఆరంభ ప్రతులకు కాలమును నిర్ణయించుట నిజముగా అధిక సాంకేతిక విజ్ఞానము, మరియు పండితులు ప్రాచీన ప్రతులకు కాలము నిర్ణయించడానికి మూడు విధాలైన రుజువులను ఉపయోగిస్తారు. ఒకటి, మరియు వాస్తవానికి అత్యంత ప్రాముఖ్యమైనది, — ఇది కొన్నిసార్లు విద్యార్థులను ఆశ్చర్యపరుస్తుంది — కాని అత్యంత ప్రాముఖ్యమైన పురాలిపి శాస్త్రం. పురాలిపి శాస్త్రం పురాతన చేవ్రాతలను సూచిస్తుంది; "పురా" అనగా పాత మరియు "లిపి" అనగా వ్రాత; కాబట్టి పురాతన రచన. పండితులు, పురాలిపి శాస్త్ర నిపుణులు ప్రతులు వ్రాయబడిన తరువాత కొనిసార్లు కొన్ని దశాబ్దాలలో, లేక ఖచ్చితంగా యాభై సంవత్సరాల్లో అవి వ్రాయబడిన కాలములను చెప్పగలరు, ఎందుకంటే ఒక భాషలో చేవ్రాత కాలక్రమేనా మారుతుంటుంది. కొన్నిసార్లు స్వయంగా వర్ణమాల కూడా దాని రచనల ఆధారంగా కాలక్రమేనా మారుతుంది, కాని విషయాలు వ్రాయబడిన పద్ధతి ప్రకారం మాత్రం ఖచ్చితముగా మారుతుంటుంది; కాబట్టి అది పురాలిపి శాస్త్రం. రెండవది ఒక విధమైన రసాయన విశ్లేషణ. ఉదాహరణకు, కార్బన్ ఫోర్టీన్ డేటింగ్, లేదా ఇతర విధమైన పరీక్షలు ఉన్నాయి, దీనిలో దాని కాలమును నిర్ణయించేందుకు వారు శిరాను లేదా జంతు చర్మమును లేదా వ్రాయబడిన డాక్యుమెంట్ ను పరీక్షిస్తారు. ప్రతికి కాలమును కేటాయించు మూడవ విధానము

> బాహ్యపరముగా చేయబడిన వ్యాఖ్యాలు లేదా ప్రకటనలు. వాటిని కాపీ చేసిన శాస్త్రులు చాలా అరుదుగా వాటికి కాలమును నిర్ణయించారు కాని ఆ ప్రతు ఎప్పుడు కాపీ చేయబడినదో గుర్తించుటకు మనకు సహాయము చేయుటలో కొన్నిసార్లు వారు సంజ్ఞామానం లేదా వ్యాఖ్యను చేస్తారు. కాబట్టి ప్రతుల కాలమును నిర్ణయించుటకు ఇవి మూడు వేర్వేరు విధానాలు.

డా. మార్క్ స్ట్రాస్

లూకా సువార్త యొక్క అత్యంత విశ్వసనీయ ప్రారంభ ప్రతులలో ఒకటి పపిరస్ సంఖ్య 75, మరియు ఇది తరచుగా "పే-75"గా సూచించబడింది. ఈ వ్రాతప్రతి సుమారు క్రీ.శ. 180 నాటిది. దీనిలో ఇతర ప్రాచీన వ్రాతప్రతుల కంటే ఎక్కువగా మూడవ సువార్త ఉంది, మరియు దీనికి "లూకా వ్రాసిన సువార్త" అను శీర్షిక ఉంది.

అనేక ఇతర ప్రాచీన వ్రాతప్రతులు లూకాను సువార్త రచయితగా గుర్తిస్తాయి, మరియు ప్రాచీన వ్రాతప్రతులు ఏవియు కూడా దీనిని వేరెవ్వరికి ఆపాదించవు. మూడవదిగా, ఆదిమ సంఘము యొక్క రచనలు కూడా లూకాను రచయితగా గుర్తిస్తాయి.

ఆదిమ సంఘము యొక్క ముఖ్యమైన డాక్యుమెంట్లు తరచుగా మూడవ సువార్తను లూకాకు ఆపాదిస్తాయి. సుమారు క్రీ.శ. 170 నుండి 180 మధ్య నిర్ణయించబడిన, మురటోరియన్ ఫ్రాగ్మెంట్, క్రొత్త నిబంధన పుస్తకాలను ప్రామాణిక పుస్తకాలుగా పరిగణించిన ప్రాచీన డాక్యుమెంట్ గా ఉంది, మరియు ఇది స్పష్టముగా మూడవ సువార్త రచయిత లూకా అని చెప్తుంది.

లూకా సువార్తకు యాంటి-మార్సియోనైట్ ప్రోలాగ్ గా పిలువబడుతున్న మరొక ప్రాచీన సాక్ష్యము హెరెటిక్ మార్సియన్ ను తిరస్కరించుటకు సుమారు క్రీ.శ. 160-180లో వ్రాయబడినది. ఇది మూడవ సువార్తను ఈ విధముగా పరిచయము చేస్తుంది.

> లూకా, సిరియాలోని అంతియొకయకు చెందినవాడు, ఉద్యోగరీత్యా ఒక వైద్యుడు, అపొస్తలుల యొక్క శిష్యుడు. తరువాత కాలములో ఆయన పౌలును అనుసరించాడు ... లూకా, ఆత్మ ప్రేరణలో, అకయ ప్రాంతములో తన సువార్త అంతటినీ రచించాడు.

అంతేకాక, రెండు మరియు మూడవ శతాబ్దపు అనేక సంఘ నాయకులు లూకాను మూడవ సువార్త రచయితగా గుర్తించారు. ఉదాహరణకు, క్రీ.శ. 130 నుండి 202 వరకు నివసించిన ఐరేనియస్; సుమారు క్రీ.శ 150 నుండి 215 వరకు నివశించిన అలగ్జెంద్రియ వాడైన క్లెమెంతు; మరియు క్రీ.శ. 155 నుండి 230 వరకు నివశించిన తెర్తుల్లు లూకాను రచయితగా ధృవీకరించారు.

> లూకా మూడవ సువార్త యొక్క రచయిత అని మనము ప్రతివిధమైన నమ్మకమును కలిగియుండవచ్చని నా భావన. లూకా ఒక వైద్యుడు అని అపొస్తలుల కార్యములు ద్వారా మనకు తెలుసు, వాస్తవానికి, పౌలు చిన్న ఆసియా పైభాగములో త్రోయ అను ప్రదేశమునకు వస్తున్నప్పుడు ఇతనిని

**కలుసుకున్నాడు. ఆయన లూకాను కలుసుకున్నాడు, మరియు వారిద్దరూ ఫిలిప్పీకి కలసి పయనించారు మరియు ఒక వైద్యునిగా లూకా ఫిలిప్పీలోనే ఉండెను, తదుపరి పౌలు క్రీ.శ. 57లో యెరూషలేముకు వెళ్లే సమయములో ఫిలిప్పీలో అతనిని తిరిగి కలుస్తాడు. కాబట్టి లూకాకు పౌలు బాగుగా తెలుసు, ఆయనతో పయనించాడు అను విషయము క్రొత్త నిబంధన ద్వారా మనకు తెలుస్తుంది, మరియు లూకా సువార్తను వ్రాసినది ఈ లూకాయే అని ప్రతి విధమైన రుజువు ఉంది.**

డా. పీటర్ వాల్కర్

**మీరు పౌలు యొక్క సహచరులలో ఒకని పేరు ఉజ్జాయింపుగా చెప్తే, బహుశా లూకా గుర్తుకురాడు. పౌలు పత్రికల్లో అతడు అంత ప్రాముఖ్యమైన వ్యక్తి కాదు. మీరు బహుశా తీతు లేదా వేరొకరి పేరు చెప్తారు. పౌలు పత్రికల్లో అతడంత ముఖ్యమైన వ్యక్తి కాదు అను వాస్తవము, సువార్త మరియు అపొస్తలుల కార్యములు రెండూ లూకాకు ఆపాదించబడుట బహుశా సరైనదే అని సూచిస్తుంది. అయితే సువార్తలు మొదటిగా ప్రసారం చేయబడిన ఆరంభ దశలో వాటికి ఆపాదించబడిన వ్యక్తుల పేర్లను ఆలోచించుట మంచి విషయమే అని నేను భావిస్తున్నాను. కాబట్టి లూకాకు ఈ సువార్త ఆపాదించబడుట మరియు అదే రచయిత అపొస్తలుల కార్యముల్లో పౌలు సహచరుడిగా కనిపిస్తున్నాడను వాస్తవము యొక్క కలయిక, రెండు పుస్తకాల రచయిత పౌలు సహచరుల్లో ఒకడును, పౌలు ప్రయాణాలు కొన్నిటిలో కలసి పయనించిన లూకా అని చెప్పడానికి గొప్ప అవకాశమును కలిగిస్తుంది.**

డా. రిచార్డ్ బక్హాం

ఈ సువార్తను లూకా వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయమును మనము ధృవీకరించాము గనుక లూకా యొక్క వ్యక్తిగత చరిత్రను చూద్దాము.

## వ్యక్తిగత చరిత్ర

లూకా వ్యక్తిగత చరిత్రను గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము కనీసము నాలుగు విషయాలు తెలియజేస్తుంది. మొదట, ఆయన అపొస్తలుడు కాడు. వాస్తవానికి, లూకా తన సువార్తలో వ్రాసిన ఏ సంఘటనలకు కూడా ప్రత్యక్ష సాక్షిగా లేనట్లుగా కనిపిస్తుంది. లూకా సువార్త 1:1-2 నుండి ఈ వివరాలు వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఆరంభము నుండి కన్నులార చూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు (లూకా 1:1-2).

> చరిత్ర రచనను పరిచయం చేయడానికి చరిత్రకారుడు తరచూ వ్రాసే ముందుమాటను కలిగియున్నది నాలుగు సువార్తల్లో లూకా సువార్త ఒక్కటే. కాబట్టి ఆ కాలములో చారిత్రిక పద్ధతిని అనుసరించడమును గూర్చి ప్రత్యేక అహంకృతి కలిగిన వ్యక్తి లూకా అని ఇది సూచిస్తుంది. మరియు ముందుమాటలోని ఆధారములను గూర్చి ఆయన మాట్లాడాడు. ఆయన ప్రత్యక్ష సాక్ష్యముగా ఉన్నానని చెప్పడము లేదు, కాని ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యమును తీసుకొని నమోదు చేస్తున్నానని చెప్పాడు. కాబట్టి ప్రత్యక్ష సాక్షి సాక్ష్యమును గూర్చిన ఆయన ప్రకటన మనకు ఉంది. అయితే పౌలు యెరూషలేముకు వెళ్లినప్పుడు, యెరూషలేముకు ఆయన చివరి ప్రయాణములో లూకా ఆయనతో కూడా ఉన్నాడు, పౌలు 2 సంవత్సరాల పాటు చెరసాలలో ఉన్నాడు. లూకా యెరూషలేములో మరియు పాలస్తీనాలోని ఇతర ప్రదేశాల్లో ఆ కాలములోనే తిరుగినట్లు కనిపిస్తుంది. కాబట్టి ఆయనకు తగినంత అవకాశం ఉంది, వాస్తవానికి 2 సంవత్సరాలు, ఆయన ఇంటర్వ్యూ చేసియుండవచ్చు, – ఒక మంచి ప్రాచీన చరిత్రకారుడు చేయాలనుకున్నట్లుగా – అతడు యెరూషలేము సంఘములో సభ్యులుగా ఉన్న, ప్రభువు సహోదరుడైన యాకోబు వలె ఖచ్చితముగా చుట్టూనున్న ప్రత్యక్ష సాక్షులను ఇంటర్వ్యూ చేసియుండవచ్చు. పండ్రెండుగురు అపొస్తలులలో కొందరు బహుశా యెరూషలేము చుట్టూ లేదా పాలస్తీనాలోని ఇతర భాగాలలో ఉండిరి. కాబట్టి ప్రత్యక్ష సాక్షులను ఇంటర్వ్యూ చేయుటకు లూకా ఒక మంచి స్థానములో ఉన్నాడు. అంతేగాక పౌలుతో కూడా అతడు రోమాకు వెళ్లాడు, మరియు అక్కడ యేసును గూర్చి జ్ఞాపకమున్న కథలు చెప్పే ఇతర ప్రజలు కూడా ఉన్నారు. కాబట్టి లూకా ప్రత్యక్ష సాక్షులతో చాలా మంచి సంబంధము కలిగియున్నాడని మనము చెప్పవచ్చు.
>
> డా. రిచార్డ్ బక్హాం

రెండవదిగా, లూకా క్రైస్తవ్యములోకి వచ్చిన ఒక అన్యుడుగా కూడా కనిపిస్తున్నాడు. పౌలు చెరసాలలో నుండి కొలస్సీయులకు వ్రాసినప్పుడు, ఆ సమయములో పౌలుతో కూడా ఉన్న లూకా నుండి కూడా వందనములు తెలియజేశాడు. కొలస్సీ 4:14లో పౌలు ఏమి వ్రాశాడో వినండి,

> లూకా అను ప్రియుడైన వైద్యుడును, దేమాయు మీకు వందనములు చెప్పుచున్నారు (కొలస్సీ. 4:14).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వచనములు 10-11లో, ఆ సమయములో ఆయనతో పని చేస్తున్న అరిస్తార్కు, మార్కు మరియు యూస్తు అనువారు మాత్రమే యూదులు అని పౌలు చెప్పాడు గనుక ఇది ప్రాముఖ్యమైనది. కాబట్టి, లూకా ఒక అన్యుడు అని చెప్పి ముగించడం యుక్తమైనది. అపొస్తలుల కార్యములు 1:19లో, లూకా అరమాయిక్ ను "వారి భాష"గా వివరించిన దానిని బట్టి ఇది రుజువుచేయబడింది. అరమాయిక్ యూదుల భాష, కాని ఆయన భాష కాదు.

మూడవది, లూకా విద్యావంతుడుగా కూడా కనిపిస్తున్నాడు. క్రొత్త నిబంధన గ్రంథములో చాలా పుస్తకాలు సాధారణంగా స్పష్టమైన గ్రీకు భాషా శైలిలో వ్రాయబడినవి. అయితే లూకా సువార్తలోని భాషా ప్రయోగము మరింత కుతర్కమైనదిగా ఉంది.

లూకా విద్యావంతుడు అనే వాస్తవము కొలస్సయులకు 4:14లో పౌలు ఆయనను "వైద్యుడు"గా గుర్తించుటలో కూడా ప్రతిబింబించబడింది. క్రొత్త నిబంధన కాలములో వైద్యము అనేది నేటివలె ఒక క్రమబద్ధమైన శిక్షణగా లేనప్పటికీ, దీనికి నైపుణ్యత, యోగ్యత మరియు నేర్చుకొనే స్థాయి అవసరమై యుండేవి.

లూకా వ్యక్తిగత చరిత్రను గూర్చి మనకు తెలిసిన నాలుగవ విషయము ఏమనగా అపొస్తలుల కార్యములలో పరిచర్యను గూర్చి నివేదించబడిన అనేక సంఘటనలలో ఆయన పౌలుతో పాలివాడుగా ఉన్నాడు.

ఫిలేమోను పత్రిక వచనము 24లో పౌలు వివరించినట్లుగా, లూకా అతని "జతపనివాడు." అపొస్తలుల కార్యములు 16:6-10 ప్రకారం, లూకా మొదటిగా పౌలును త్రోయలో కలిశాడు మరియు మాసిదోనియకు వెళ్లుమని పరిచర్య పిలుపుకు పౌలు స్పందించినప్పుడు అతనితో కూడా వెళ్లాడు. అపొస్తలుల కార్యములు 16:40-20:5లో నమోదు చేయబడిన ఫిలిప్పీలో సుదీర్ఘ నివాసము మినహా ఆ సమయము నుండి లూకా ఎల్లప్పుడు పౌలుతో కూడా ఉన్నాడు. లూకా యొక్క విశ్వాస్యతను గూర్చి ప్రత్యేకముగా అపొస్తలుల కార్యములు 27:1లో చెప్పబడింది, అక్కడ అతడు రోమాకు పౌలు చేసిన ప్రమాదకరమైన ప్రయాణములో కలసి వెళ్లాడు.

> క్రొత్త నిబంధన ప్రజలందరిలోకెల్లా, లూకాను కలవాలని నేను ఆశపడుచున్నాను. ఒకసారి, నేను వైద్యుడ్ని కావాలని ఆశించాను, గనుక అతడు ఎల్లప్పుడు నన్ను ఆశ్చర్యపరచాడు. సువార్తల్లో ఒకదాన్ని వ్రాయడానికి అతడు అర్హత సాధించినప్పుడు, వాటిపై నా వీక్షణకు సరిపోయే అనేక విషయాలు ఉన్నాయని నేను భావించాను. మొదటిది కేవలము వ్యక్తిగతమైనది. అపొస్తలుల కార్యములు 16లో లూకా "మనము" అని మాట్లాడాడు. అకస్మాత్తుగా అతడు చిత్రములోకి వస్తాడు; అతనికి కేవలం ఒక పరోక్షమైన నివేదిక మాత్రమే అందడం లేదు. జరుగుతున్న సన్నివేశములలో భాగమైయున్న వారితో కూడా లూకా కలిశాడు, మరియు ఆదిమ క్రైస్తవ్యమును నేరుగా అనుభవించుటకు వారికి అవకాశము కలిగింది. మరియు అది ఒక ఆశక్తికరమైన విషయమని నేను భావిస్తున్నాను. రెండవ విషయము ఆయన వైద్యుడు అనే ఒక వాస్తవము. నేను కూడా ఒక వైద్యుని కావలెనని ఆశించాను కాబట్టి, చికిత్సను సరిగా చేసే వ్యక్తి ఈ విధంగానే ఉంటాడు అని నేను గ్రహించాను. వారి వాస్తవాలు నిక్కచ్చిగా పొందాలని వారు

> జాగ్రతపడతారు, మీకు తెలుసు కదా, వారి వివరాలు చాలా ఖచ్చితంగా ఉండాలని చూస్తారు, ఎందుకంటే వారు నిర్ధారించునది ఆ రోగికి మంచిదై మాత్రమే ఉంటుంది. లూకాను గూర్చి నాకు తట్టే మూడవ విషయము బహుశ గ్రీకు-రోమా ప్రపంచంలో ప్రయాణించుటలో తనకుండిన దృక్పథం. సువార్త కథనములపై తనకుండిన దృక్పథం కేవలం ఇశ్రాయేలు లేదా పాలస్తీనాకు మాత్రమే పరిమితమైనది కాదు. అది ఒక సార్వత్రిక దృక్పథం. క్రైస్తవ సువార్త ప్రపంచీకరణ చెందుతుండడమును గూర్చి మనము ఆలోచించే ఈ దినములో, ఒక వాస్తవికమైన అవగాహనతో మనము లూకా సువార్తను చదవచ్చు, ఎందుకనగా గ్రీసులో మరియు రోమాలో మరియు ఇతర గ్రీకు-రోమా ప్రపంచంలో తనకు అనేక అవకాశాలు ఉండినాయి. యేసును గూర్చిన సందేశము అది అందింపబడుతున్న ఆ సంస్కృతిలో ఎలా అన్వయింపబడుతుందో అనే విషయమును పరిశీలించుటకు అతనికి అవకాశము దొరికింది.
>
> డా. స్టీవ్ హార్పర్

ఇప్పటివరకు మూడవ సువార్త యొక్క గ్రంథకర్తను గూర్చి మనము విశదీకరించాము గనుక ఇప్పుడు లూకా యొక్క వాస్తవిక శ్రోతలను చూద్దాము.

## వాస్తవిక శ్రోతలు

లూకా యొక్క వాస్తవిక శ్రోతలను గూర్చి రెండు దశల్లో విశదీకరించుదము. మొదటగా, పుస్తకము ప్రత్యేకముగా థెయొఫిలాకు అంకితము చేయబడిన విషయమును చూద్దాము. మరియు రెండవదిగా, పుస్తకము విస్తృత శ్రోతలకు కూడా వర్తిస్తుందను సంభావ్యతను గమనించుదము. లూకా యొక్క మొదటి పాఠకుడిగా థెయొఫిలాతో ఆరంభించుదము.

### థెయొఫిలా

> లూకా 1:1-4లోని థెయొఫిలా ఎవరు మరియు అది ఎవరిని సూచిస్తుంది అను విషయముపై శతాబ్దాలుగా అనేక వాదనలు జరిగాయి మరియు అపొస్తలుల కార్యములు 1:1-2లో కూడా ఆయనను గూర్చి చెప్పబడింది. థెయొఫిలా, "థెయొఫిలా" అను పదమునకు అర్థము "దేవుని ప్రేమించువాడు", మరియు ఇందుమూలముగా, బహుశా థెయొఫిలా నిజమైన వ్యక్తి కాదుగాని సంఘములో దేవుని ప్రేమించు లూకా సువార్త పాఠకులను సూచిస్తుందని చాలామంది భావించారు. వాస్తవానికి, మరొక ప్రధానమైన సంభావ్యత ఏమనగా థెయొఫిలా ఒక వ్యక్తి కావచ్చు. చాలామంది పండితులు, మరియు దాని విలువను బట్టి నేను కూడా ఈ రెండవ అభిప్రాయమును ఆమోదిస్తాము, ఎందుకనగా అక్కడ లూకా ఆయనను "ఘనతవహించిన," "*క్రటిస్టా*," అని వర్ణించాడు, మరియు తరువాత

> లూకా ఆ పదమును రోమా అధికారులైన ఫెలిక్స్ మరియు అగ్రిప్పకు ఉపయోగించాడు. కాబట్టి ఉన్నతమైన స్థానములో ఉన్న వ్యక్తిని మరియు బహుశా రోమా ప్రభుత్వములో ప్రత్యేకముగా ఉన్నతమైన వ్యక్తిని సూచించుటకు లూకా మనస్సులో సాంకేతిక వ్యక్తీకరణం ఉంది. దానికి మించి, లూకా 1:1-4 నిజముగా ఒక అంకితము చేయబడిన మాటగా కనిపిస్తుంది. ఉపోద్ఘాతపు అంకితముల కోవకు చెందినదిగా కూడా ఇది అగుపడుతుంది. ఒక ప్రాపకునికి, లేదా ఆ పనిని ఉత్పన్నం చేయుటకు ఖర్చుపెట్టిన ఒక వ్యక్తికి ఈ విధమైన పరిభాషతో కూడిన చారిత్రిక రచనలు అంకితము చేయబడుతుండేవి. కాబట్టి, అంకితపు వాక్యములని మనకు ఏవైతే తెలుసునో వాటి కోవలోకే ఇవి చేరుతాయి మరియు ఆ కారణాన, నేను చెప్పున్నట్లుగా, ఖచ్చితముగా ఈ థెయొఫిలా అనువాడు ఒక వాస్తవికమైన వ్యక్తియై ఉండే ఉంటాడు.
>
> డా. డేవిడ్ బౌర్

థెయొఫిలా అనువాడు తన ప్రాపకుడు అని, అనగా తన రచనకు ఆజ్ఞయిచ్చి మరియు దానికి ఆర్థిక సహాయము చేసినవాడిగా, లూకా యొక్క పీఠిక సూచిస్తుంది. లూకా 1:3లో, తన రచనను లూకా "ఘనత వహించిన థెయొఫిలా"కు, లేదా *క్రాటిస్టే థెయొఫిలె*కు అర్పించాడు. *క్రాటిస్టే* అనే మాట ఉన్నతమైన ఘనతను సూచించు పదము. నిజానికి, క్రొత్త నిబంధన మొత్తములో కేవలము మరి యిద్దరు వ్యక్తులను గూర్చి మాత్రమే ఈ పదము ప్రయోగించబడింది: రోమా గవర్నరులైన ఫెలిక్సు మరియు ఫేస్తు. ఒకవేళ థెయొఫిలా అనువాడు ఉన్నతమైన ఘనతనొందిన రోమా అధికారి కాకపోయినప్పటికీ కూడా, ఆయన ఖచ్చితముగా గౌరవము మరియు ప్రాముఖ్యత కలిగిన వ్యక్తియై ఉంటాడు.

కాగా, లూకా మరియు థెయొఫిలాకు మధ్యగల సంబంధము కేవలము ఒక ప్రాపకునికి మధ్య ఉండే సంబంధము కంటే మరింత సంక్లిష్టమైనది. ఒక విధముగా, థెయొఫిలా అనువాడు లూకాకు విద్యార్థి కూడా. లూకా 1:3-4లో, మనము ఈ మాటలు చదువుతాము:

> గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటి నన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:3-4).

థెయొఫిలాకు అప్పటికే యేసును గూర్చి తెలుసు. కాని, తాను బోధింపబడిన సంగతులను గూర్చి మరింత విశ్వాసమును థెయొఫిలాకు కలిగించు నిమిత్తము లూకా యేసు జీవితము యొక్క ఈ సంపూర్ణమైన క్రమబద్ధ నివేదిక వ్రాసాడు.

థెయొఫిలాయే తన మొదటి చదువరిగా లూకా స్పష్టంగా వ్రాయుట చూచిన తరువాత, లూకా మరింత విస్తృతమైన శ్రోతలకు కూడా వ్రాశాడు అని భావించడం కొంత సహాయకరంగా ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## విస్తృత శ్రోతలు

కేవలము థెయొఫిలాకే కాకుండా లూకా విస్తృత శ్రోతలకు వ్రాశాడని చెప్పడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒకటి, ఆదిమ క్రైస్తవులు పత్రికలను మరియు ఇతర రచనలను ఒకరితోనొకరు పంచుకొనేవారు. ఒక ఉదాహరణగా, కొలస్సీ 4:16లో పౌలు ఏమి వ్రాశాడో వినండి:

> ఈ పత్రిక మీరు చదివించుకొనిన తరువాత లవొదికయ వారి సంఘములోను చదివించుడి; లవొదికయకు వ్రాసి పంపిన పత్రికను మీరును చదివించుకొనుడి (కొలస్సీ. 4:16).

ఆదిమ క్రైస్తవులు తమ రచనలను పంచుకొనేవారు గనుక, థెయొఫిలా లూకా యొక్క పుస్తకాలను పంచడానికి చాలా ఆతురతతో ఉన్నాడని చెప్పవచ్చు.

అంతకంటే, లూకా మనస్సులో విస్తృత శ్రోతలు ఉన్నారని సువార్త యొక్క ఉన్నత సాహిత్య లక్షణము స్పష్టము చేస్తుంది. ఈ శైలి కేవలము ఒక వ్యక్తికి మాత్రమే ఉద్దేశించబడిన ఒక వ్యక్తిగత నోటు అయితే కాదు. లూకా 1:3లో లూకా సంప్రదించిన విస్తృత చారిత్రిక పరిశోధన మరింత విస్తృత శ్రోతలను సూచించేదిగా ఉంది. మరియు దీనిని మించి, ఈ సువార్త యొక్క అధిక వైశాల్యము మరియు అపొస్తలుల కార్యముల పుస్తకము మరింత విస్తృత శ్రోతలకు ఉద్దేశించబడిన పెద్ద రచనను లూకా ఉత్పన్నం చేయుచున్నాడని సూచిస్తున్నాయి. ఈ విస్తృత శ్రోతలు ఎవరు?

లూకా అన్య క్రైస్తవులకు వ్రాసాడనడం సాధ్యమే. ఉదాహరణకు, ఆయన గ్రీకు శైలి అన్యులది. దేవుని రాజ్య సువార్త అందరికీ అను ఆయన ఉద్ఘాటన రక్షణ అన్ని రాజ్యాలకు అని నొక్కి చెప్తుంది. వాస్తవానికి, లూకా సువార్త యూదు క్రైస్తవులకు కూడా విలువైనది. కాని మత్తయి సువార్త వారికి నేరుగా వర్తించినట్లుగా ఇది వర్తించదు.

సాధరణ కోణములో, బైబిలు మొత్తము చరిత్ర అంతటిలో గల ప్రజలందరిచే చదువబడి అర్థము చేసికొనబడాలని దేవుడు ఎప్పుడు ఉద్దేశిస్తున్నాడు. కొంతమంది రచయితలు కొన్ని కొన్ని పుస్తకములను వ్రాయునట్లుగా పరిశుద్ధాత్ముడు ప్రేరేపించినప్పుడు, ఆయన వారివారి వ్యక్తిగత వ్యక్తిత్వము మరియు ఆసక్తులకనుగుణంగా పనిచేసాడు అని గుర్తించడం ప్రాముఖ్యం. ఈ ప్రధానమైన అర్థములో, థెయొఫిలా మరియు ఇతర మొదటి-శతాబ్దపు అన్యజన క్రైస్తవుల అవసరతలతో నేరుగా ఈ సువార్త మాట్లాడునట్లుగానే లూకా రూపించాడు. దీనికి విరుద్ధముగా, లూకా వారికి వ్రాసిన దానిని ఆధునిక శ్రోతలు ఎక్కువగా వింటున్నారు. కానీ ఈ సువార్తను చదువుతుండగా లూకాను మరియు ఆయన యొక్క మూల శ్రోతలను మనస్సులో ఉంచుకొని గనుక మనము చదివితే, ఆయన ఏమి వ్రాసాడో అనేది అర్థం చేసుకొనుటకు మనము మరింత సంసిద్ధత కలిగి ఉంటాము, మరియు మన సొంత జీవితములకు కూడా అన్వయించుకోగలుగుతాము.

ఈ సువార్త యొక్క రచయిత మరియు శ్రోతలు ఎవరో తెలిసికొనిన పిమ్మట, దీని సందర్భమును పరిశీలించుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## సందర్భము

లూకా సువార్త యొక్క సందర్భమును రెండు దశల్లో విశదీకరించుదము. మొదట, అది వ్రాయబడిన కాలమును చూద్దాము. మరియు రెండవది, లూకా వ్రాయడానికి గల ఉద్దేశము ఏమిటో చూద్దాము. లూకా సువార్త యొక్క కాలముతో ఆరంభించుదము.

### కాలము

కనీసము రెండు విషయాలు క్రీ.శ. 65 మరియు 67 మధ్యగల కాలమును సూచిస్తాయి. మొదట, లూకా సువార్తను మరియు మార్కు సువార్తను సరిపోల్చడము వలన అనేకమంది క్రొత్త నిబంధన పండితులు లూకా తన పరిశోధనలో మార్కు సువార్తను ఉపయోగించాడని చెప్పారు. మార్కుపై మన మునుపటి పాఠములో, మార్కు సువార్త వ్రాయబడిన కాలము, క్రీ.శ. 64 అని చెప్పి ముగించవచ్చును. లూకా మార్కును తన వనరుగా ఉపయోగించుకుంటే, అప్పుడు తన సువార్తకు అనుకూలమగు మూల తారీఖు దీనికి కొంత సమయము తరువాత, అనగా షుమారు క్రీ.శ. 65 తరువాత అయి ఉండవచ్చు.

రెండవదిగా, అపొస్తలుల కార్యములు పుస్తకము ఖచ్చితముగా క్రీ.శ. 69కు మించకుండా, మరియు బహుశ క్రీ.శ. 67 మించకుండా కూడా వ్రాయబడి ఉంటుంది అని అంచనా వేయవచ్చు. అపొస్తలుల కార్యములు పుస్తకము ప్రాముఖ్య సంఘటనలన్నిటినీ నమోదు చేయలేదు, ఉదాహరణకు క్రీ.శ. 65లో జరిగిన పౌలు యొక్క హత్యను గాని, క్రీ.శ. 68లో ముగిసిన నీరో యొక్క హింసాకాండను గానీ, లేదా క్రీ.శ. 70లో జరిగిన యెరూషలేము యొక్క పతనమును గానీ నమోదు చేయలేదు. ప్రాముఖ్యమైన ఈ సంఘటనలను వ్రాయకపోవడమును బట్టి చూస్తే లూకా అపొస్తలుల కార్యములు పుస్తకమును ఈ సంఘటనల సంభవమునకు ముందు, లేదా ఆయనకు వీటిని గూర్చి తెలియడానికి ముందు అయినా వ్రాసి ఉంటాడు అని మనకు తెలుస్తుంది. మరియు అపొస్తలుల కార్యములు 1:1 ప్రకారం, లూకా అపొస్తలుల కార్యములు పుస్తకమును వ్రాయుటకు మునుపే లూకా యొక్క సువార్త ముగిసిందని తెలుస్తుంది. కాబట్టి లూకా తన సువార్తను దరిదాపుగా క్రీ.శ. 67 లోపే ముగించాడని 67 మించకుండా కూడా వ్రాయబడి ఉంటుంది అని అంచనా వేయవచ్చు. మరియు ఆయన ఖచ్చితంగా ఈ సువార్తను యెరూషలేము పతనము చేయబడిన క్రీ.శ. 69లోపే ముగించి ఉంటాడు.

లూకా ఎప్పుడు ఈ పత్రికను వ్రాశాడు అనే విషయమును మనము చూచాము గనుక, ఇప్పుడు దాని ఉద్దేశమునకు మనము తిరుగుదాము.

### ఉద్దేశము

లూకా 1:3-4లో, పరిశోధనకు మరియు ఈ సువార్తను వ్రాయుటకు లూకా ఈ ఉద్దేశాలను ఇచ్చాడు:

> గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటి నన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని (లూకా 1:3-4).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లూకా థెయొఫిలాకు, మరియు ఆయనవంటి ఇతర అన్యజన క్రైస్తవులకు యూదుల మెస్సీయయైన యేసునందు తమకున్న యౌవన విశ్వాసమును బలపరచు నిమిత్తము వ్రాసాడు.

లూకా వ్రాసినప్పుడు, థెయొఫిలా వంటి అన్యజన క్రైస్తవులు తమ విశ్వాసమునకు ప్రాముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొన్నారు. ఈ సవాళ్లు కనీసం రెండు వనరులనుండైనా వచ్చి ఉంటాయి. మొదటిది, రోమాలో నీరో క్రైస్తవులను హింసించడం ద్వారా ఆ సామ్రాజ్యమంతటిలో ఈ హింసాకాండ వ్యాపిస్తుందేమోననే భయం సృష్టింపబడింది. యేసు దేవుని యొక్క రాజ్యమును తెచ్చాడు అనే క్రైస్తవుల వాదనను అనుమానించునట్లు కొంత మంది ప్రజలను ఈ భయము చేసింది.

రెండవది, అధికశాతము యూదులచే నిండిన సంఘములో అన్యజనుల కుండిన స్థానమును గూర్చి క్రైస్తవులు వాదించుకొంటూ ఉన్నారు. మానవాళిలోని సమస్త కుటుంబములకు యేసు రక్షణను అందించాడు అనే వాదనను అనుమానించునట్లుగా ఈ పక్షపాతం మరియు విభజన చేసాయి.

ఈ సవాళ్లకు మరియు అనుమానాలకు స్పందనగా, యేసును వెంబడించడంలో అన్యజన విశ్వాసులు సరియైన నిర్ణయాన్నే తీసుకున్నారు అని చెప్పుటకు లూకా ఈ సువార్తను వ్రాసాడు. యేసు నిజముగానే దేవుని రాజ్యమును ఆవిష్కరించాడు. మరియు అన్యజన క్రైస్తవులు నిజంగానే దేవుని యింటిలో సంపూర్ణ సభ్యులుగా ఉన్నారు. వారు యేసు పట్ల నమ్మకముగా ఉంటే, వారు రక్షణ యొక్క ఆశీర్వాదములన్నిటినీ స్వీకరిస్తారని వారు నిశ్చయత కలిగి ఉండవచ్చు.

ఇప్పటికి మనము లూకా సువార్త యొక్క నేపథ్యాన్ని చూచాము గనుక, మన రెండవ ప్రధాన అంశమునకు మనము తిరుగుదాము: దాని ఆకృతి మరియు విషయసూచిక.

## ఆకృతి మరియు విషయసూచిక

ఈ శీర్షికలోని మునుపటి పాఠముల నుండి మీకు జ్ఞాపకం ఉండి ఉండవచ్చు, ఒక విశాల కోణంలో నాలుగు సువార్తలు అన్నీ కూడా యేసు జీవితమును కాలానుక్రమంగా పరిగణిస్తున్నాయి. కాని చిన్న తరహాలో చూస్తే, కొన్నిసార్లు యేసును గూర్చిన కథనములను అవి వివిధ నియమములకనుగుణంగా అమర్చుతాయి. ఉదాహరణకు, మత్తయి మరియు మార్కు అనువారు కొన్ని కొన్ని అంశముల ఆధారంగా తమ తమ రచనలను కొన్నిసార్లు అమర్చినట్లుగా మనము చూచాము. పోలికతో చూస్తే, లూకా మాత్రము తన రచనలోని ఎక్కువ భాగమును భౌగోళికశాస్త్రముకనుగుణంగానే అమర్చాడు.

ఈ పాఠములోని మన ఉద్దేశముల కొరకు, లూకా సువార్తను మనము మూడు భాగాలుగా విభజించుదాము: 1:1-4లో ఒక చిన్న పీఠిక, ఆ తరువాత అయిదు ప్రధాన కథనముల భాగములు:

- సువార్త యొక్క మొదటి ప్రధాన భాగము యేసు యొక్క ఆరంభములను గూర్చి వివరుస్తూ యూదయ మరియు యొర్దాను నదీ ప్రాంతములపై దృష్టిస్తుంది. ఈ భాగము 1:5-4:13 వరకు ఉంది.
- రెండవ ప్రధాన భాగము గలిలయలోని యేసు పరిచర్యను గూర్చిన కథనము, ఇది 4:14-9:50 వరకు ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

- మూడవ ప్రధాన భాగము 9:51-19:27లో యెరూషలేమునకు యేసు ప్రయాణమును గూర్చి నివేదిస్తుంది.
- నాల్గవ ప్రధాన భాగము 19:28-21:38లో యెరూషలేములో మరియు చుట్టుప్రక్కల యేసు చేసిన పరిచర్యను వివరిస్తుంది.
- ఆఖరుగా, అయిదవ మరియు ఆఖరు ప్రధాన భాగము మాత్రము యెరూషలేములో యేసు యొక్క సిలువ మరణము మరియు పునరుత్థానములను గూర్చిన కథనము, ఇది 22:1-24:53లో కనిపిస్తుంది.

లూకా యొక్క పీఠికను ఇప్పటికే మనము చూచియున్నాము గనుక, తన కథనము యొక్క అయిదు ప్రధాన భాగములపై మనము దృష్టించుదాము, లూకా 1:5-4:13లో గల యేసు ఆరంభములతో మొదలుపెట్టుదాము.

## యేసు యొక్క ఆరంభములు

యేసు ఆరంభములను గూర్చిన లూకా యొక్క నివేదిక యేసు పుట్టుకకు కొంచెం ముందు ఆరంభమై, బహిరంగ పరిచర్యకు ముందు వరకు గల తన జీవితమంతటినీ గూర్చి మాట్లాడుతుంది.

ఈ అధ్యాయములలో లూకా యొక్క ఉద్దేశము యేసు దేవుని కుమారుడు మరియు దావీదు కుమారుడు కూడా అని చూపించుట, తద్వారా ఆయనను సంపూర్ణ దైవత్వం మరియు సంపూర్ణ మానవత్వంగల వానిగా చూపుటయైయున్నది. కాగా, దావీదు కుమారునిలా, యేసు మెస్సీయ లేదా క్రీస్తు కూడా అయ్యున్నాడు, అనగా ఈ భూమి మీదికి దేవుని రాజ్యమును తెచ్చుట ద్వారా ఈ లోకమునకు రక్షణను కలుగజేయువాడు కూడా ఆయనే.

ఈ కథనము ఆద్యంతం, పాత నిబంధనలోని దేవుని వాగ్దానములను లూకా తరచూ ప్రస్తావిస్తూ ఉన్నాడు, యేసు ద్వారా దేవుడు ఈ వాగ్దానములను నెరవేర్చుతున్నాడు అని చూపడమే దీని ఉద్దేశం. కాబట్టి, దేవుని పట్ల నమ్మకముగా ఉండుటకు మరియు తన రాజ్యపు ఆశీర్వాదములను స్వతంత్రించుకొనుటకు గల ఏకైక మార్గం యేసును రాజుగా మరియు రక్షకునిగా స్వీకరించడమే.

ఈ అధ్యాయములు నాలుగు ప్రధాన భాగములుగా విభజింపబడగలవు: బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసుల జననములను గూర్చిన ప్రకటనలు; వారి జననములు మరియు బాల్యములు; యోహాను యేసును గుర్తించుట; మరియు యేసు దేవుని కుమారుడు అని చెప్పుటకు గల మూడు రుజువులు. లూకా 1:5-56లో ఉన్న జన్మ ప్రకటనలతో మనము మొదలెడదాము.

### జన్మ ప్రకటనలు

గబ్రియేలు దూత యొక్క ప్రత్యక్షతతో లూకా తన సువార్తను ఆరంభించడం అనేది చాలా ప్రాముఖ్యమైయున్నది. ఇశ్రాయేలు యొక్క చెర వందల సంవత్సరములు ఉంటుంది అని దానియేలు 9లో గబ్రియేలు దూత ప్రకటించినట్లుగా వందల సంవత్సరములు పూర్వము చెప్పబడింది. వారు దేవుని తీర్పులో నిలిచియున్నంత సేపు, ఇశ్రాయేలు వారు బంధకములోనే ఉన్నారు. కానీ లూకా సువార్తలో, తీర్పు కాలము ముగియబోతుందని గబ్రియేలు ప్రకటించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లూకా 1:5-25లో, బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క పుట్టుకను గూర్చి ప్రకటించాడు. గబ్రియేలు దూత యూదయలో ఉన్న జెకర్యా అనే యాజకుని దర్శించి, గొడ్రాలైన తన భార్య అద్భుతకరంగా ఒక కుమారుని కంటుంది అని ఆయనతో చెప్పాడు. ఆ బాలునికి వారు యోహాను అని నామకరణం చేయాలి. పుట్టుక నుండే అతడు పరిశుద్ధాత్మతో నిండుకొని ఉంటాడు, మరియు దేవుని రక్షణార్థమైన మార్గమును సిద్ధపరచులాగున అతడు గొప్ప ప్రవక్తయైన ఏలియా యొక్క ఆత్మతో సేవ చేస్తాడు. మొదటిలో, గబ్రియేలు యొక్క సందేశమును జెకర్యా సందేహించాడు, కాబట్టి తనకు కుమారుడు పుట్టునంతవరకు కూడా అతడు మూగవాడుగా చేయబడ్డాడు.

లూకా 1:26-38లో యోహాను జన్మను గూర్చిన ప్రకటనను యేసు జన్మను గూర్చిన గబ్రియేలు యొక్క గొప్ప ప్రకటనను లూకా జతపరచి చూపుతున్నాడు. తన గర్భములో దేవుడు అద్భుతరీతిలో ఒక కుమారుని కలిగిస్తాడని, ఆ బాలునికి దేవుడే తండ్రిగా వ్యవహరిస్తాడని గబ్రియేలు మరియతో చెప్పాడు. దేవుని కుమారునికి "రక్షకుడు" అని అర్థమునిచ్చు యేసు అనే నామము పెట్టబడాలి. ఇంకా చూస్తే, తన పితరుడైన దావీదు యొక్క సింహాసనమును అతడు స్వతంత్రించుకొంటాడు, అనగా ఆయనే మెస్సీయ, ఈ భూమికి దేవుని నిత్యరాజ్యము అనే రక్షణను తెచ్చే దావీదు యొక్క గొప్ప కుమారుడు అవుతాడు.

మరియ మరియు ఎలీసబెతు ఇద్దరు సహోదరీలు గనుక, గర్భములో దేవుని కుమారుని కలిగి ఉన్న విషయమును తన సహోదరియైన ఎలీసబెతుకు చెప్పుటకు మరియ యూదయ ప్రాంతమునకు వెళ్ళింది. లూకా 1:39-56లో మనము ఈ సందర్శనను గూర్చి చదువుతాము. మరియ ఎలీసబెతుకు శుభవచనము తెలిపినప్పుడు, తన తల్లి గర్భములో ఉండి యోహాను ఆనందముతో గంతులు వేసాడు, మరియు వెంటనే ఎలీసబెతు ఆత్మతో నిండుకొని తన కడుపులోని బిడ్డ యొక్క స్పందన యొక్క ప్రత్యేకతను అర్థం చేసికొంది. ఎలీసబెతు మరియను దీవించి, మరియ యొక్క కుమారుని తన ప్రభువుగా పిలిచింది. మరియు స్పందనలో, మరియ చాలా సుప్రసిద్ధమైన తన కీర్తనను ఆలపించింది, దీనినే మనము మాగ్నిఫికాట్ అని పిలుస్తాము, ఇది లూకా 1:46-55లో ఉంది, తన కుమారుని ద్వారా రాబోవుతున్న రక్షణను గూర్చి తన గొప్ప సంతోషమును వ్యక్తపరిచింది.

జన్మను గూర్చిన ఈ ప్రకటనల తరువాత, లూకా 1:57-2:52లో లూకా యోహాను మరియు యేసు యొక్క జననము మరియు బాల్యములను పోల్చుతున్నాడు.

## జననము మరియు బాల్యము

యోహాను యొక్క జననము మరియు బాల్యమును గూర్చిన లూకా కథనమును మనము లూకా 1:57-80లో చూడగలము. యోహాను వృద్ధులైన తల్లిదండ్రులకు జన్మించాడు. మరియు సున్నతి నిమిత్తము వారు ఎనిమిదవ దినమున ఆ బిడ్డను దేవాలయములో సమర్పించినప్పుడు, తన తండ్రి యొక్క స్వరము తిరిగి ఆయనకు వచ్చింది. ఆ సమయములో, జెకర్యా పరిశుద్ధాత్మతో నిండుకొని దావీదు యొక్క గొప్ప కుమారుడైన మెస్సీయ కొరకు తన కుమారుడు మార్గము సిద్ధపరచుతాడని ప్రవచించాడు.

లూకా 1:69-76లో మెస్సీయ యొక్క పాత్రను జెకర్యా ఎలా వివరించాడో వినండి:

> [దేవుడు] తన ప్రజలకు దర్శనమిచ్చి, వారికి విమోచన కలుగజేసెను తన సేవకుడైన దావీదు వంశమునందు మనకొరకు రక్షణశృంగమును, అనగా మన

> శత్రువులనుండియు మనలను ద్వేషించు వారందరి చేతినుండియు తప్పించి రక్షణ కలుగజేసెను. దీనినిగూర్చి (ఆయన ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను). ఆయన మన పితరులను కరుణించుటకును తన పరిశుద్ధ నిబంధనను, అనగా మన తండ్రియైన అబ్రాహాముతో తాను చేసిన ప్రమాణమును జ్ఞాపకము చేసికొనుటకును మనము శత్రువుల చేతినుండి విడిపింపబడి, మన జీవిత కాలమంతయు నిర్భయులమై, ఆయన సన్నిధిని పరిశుద్ధముగాను నీతిగాను ఆయనను సేవింపను అనుగ్రహించుటకును ఈ రక్షణ కలుగజేసెను (లూకా 1:69-76).

పాత నిబంధనలో, అబ్రాహాము మరియు దావీదుతో దేవుడు నిబంధన వాగ్దానములను చేసాడు. ఈ వాగ్దానములను దేవుడు నెరవేర్చబోతున్నాడు, మరియు తన కుమారుడైన యోహాను ఆ మార్గమును సిద్ధపరచు ప్రవక్తయై ఉంటాడు అని జెకర్యా ప్రవచించాడు.

తరువాత, లూకా 1:1-52లో, యేసు యొక్క జననము మరియు బాల్యమును గూర్చి లూకా నివేదించాడు. ఈ కథనము మరియు బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చిన తన మునుపటి కథనమునకు మధ్య అనేకమైన సమాంతరాలు ఉన్నాయి, కానీ యేసు జననము మరియు బాల్యమును గూర్చిన లూకా యొక్క కథనము మరింత వివరముగాను మరియు విపులంగాను ఉంది. దావీదు పట్టణము, యూదయ పురమైన బెత్లెహేములో యేసు పుట్టుకతో తన కథనము మొదలౌతుంది, ఇది లూకా 2:1-20లో నమోదు చేయబడింది.

యేసు యొక్క జననము చాలా దీనమైనది. ఆయన ఒక పశుశాలలో పుట్టి పశువుల తొట్టిలో పరుండబెట్టబడ్డాడు. కానీ సమీపంలో ఉండిన కాపరులకు తన పుట్టుకను గూర్చి దూత చేసిన ప్రకటన మాత్రము ఏ మాత్రము తీసిపోయినదిగా లేకుండా గంభీరంగా ఉంది. లూకా 2:10-11లో దూత ఆ కాపరులకు ఏమి ప్రకటించాడో వినండి:

> భయపడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను; దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు (లూకా 2:10-11).

దేవుని తీర్పు నుండి దేవుని ప్రజలను మెస్సీయ యొక్క రాజు రక్షిస్తాడు అనే శుభవార్త లేదా "సువార్త"ను దూత ప్రకటించింది.

తరువాత ఈ దేవదూతతో పరలోక సైన్యము చేరి యేసు యొక్క జననమును బట్టి దేవునికి స్తోత్రములు చేసారు. యేసు దీనంగా పుట్టినప్పటికీ, మరియ యొక్క కుమారుడు నిజముగానే దేవుడు ఏర్పరచుకున్న మెస్సీయ మరియు రాజు అని లూకా స్పష్టపరచాడు.

తరువాత, యేసు సున్నతిని మరియు యెరూషలేములోని దేవలయములో ఆయన ప్రతిష్టించబడుటను గూర్చి లూకా 2:21-40లో లూకా వివరించాడు. దేవాలయములో, షిమ్యోను మరియు పరిశుద్ధ ప్రవక్తనియైన అన్నాను పరిశుద్ధాత్ముడు ప్రేరేపించి ఈ లోకమునకు రక్షణను తెచ్చే మెస్సీయ యేసేయని ప్రకటింపజేశాడు. లూకా 2:30-32లో షిమ్యోను దేవుని స్తుతిస్తున్న విధానమును వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని (లూకా 2:30-32).

ఇది యెషయా 49:6 యొక్క నెరవేర్పు, ఆ వాక్యములో మనము ఈ విధంగా చదువుతాము:

> నీవు యాకోబు గోత్రపువారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును నా సేవకుడవై యుండుట ఎంతో స్వల్ప విషయము; భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై అన్యజనులకు వెలుగై యుండునట్లు నిన్ను నియమించియున్నాను (యెషయా 49:6).

షిమ్యోను ద్వారా, ఇశ్రాయేలునకు రక్షణ మరియు మహిమను తెచే మెస్సీయ యేసేయని దేవుడు ప్రత్యక్షపరచాడు. అంతేగాక, దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను ఆయన అన్యదేశములకు కూడా అందిస్తాడు, తద్వారా వారు కూడా రక్షింపబడతారు.

ఆఖరుగా, దేవాలయములో యేసు అను క్లుప్త కథనముతో యేసు యొక్క కుమారత్వము అనే అంశమునకు లూకా 2:41-52లో లూకా మరలా తిరిగాడు. యేసు పండ్రెండు సంవత్సరముల వయసుగలవాడప్పుడు, యెరూషలేములో జరుగుతున్న పస్కా పండుగకు తన తల్లిదండ్రులతో కూడా వెళ్ళాడు, కానీ వారు తిరిగి వస్తున్నప్పుడు వారి నుండి తప్పిపోయాడు. కొన్ని దినముల తరువాత తన తల్లిదండ్రులు ఆయనను దేవాలయ పరిసరములలో, బోధకులతో మాట్లాడుతుండగా చూశారు. యేసు యొక్క జ్ఞానము మరియు అవగాహనను చూచి దేవాలయము వద్దనున్న అందరూ ఆశ్చర్యపోయారు. మరియ యేసును అడిగినప్పుడు, ఆయన ఎంతటి ప్రత్యేకత గలవాడో ఆయన ఇచ్చిన స్పందన తెలిపింది. లూకా 2:49లో యేసు మరియతో ఏమి చెప్పాడో వినండి:

> నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను (లూకా 2:49).

యేసు దేవుని కుమారుడు గనుక దేవాలయము ఆయన తండ్రి యొక్క ఇల్లు.

యోహాను మరియు యేసుల జననములు మరియు బాల్యములను గూర్చి చెప్పిన తరువాత, యోహాను యేసును గుర్తించడమును గూర్చి లూకా 3:1-20లో నివేదించాడు.

## యోహాను యేసును గుర్తించడం

ఈ కథనములో, యేసును మెస్సీయగా అధికారికంగా గుర్తించడం ద్వారా దేవుని రక్షణ కొరకైన మార్గమును యోహాను సిద్ధపరచాడు. యొర్దాను నదీ ప్రాంతములలో తన ప్రకటన పరిచర్యలో, రాబోవుతున్న దేవుని రాజ్యమును గూర్చి యోహాను ప్రకటిస్తూ, తమ పాపములను ఒప్పుకోవాలని ప్రజలను హెచ్చరిస్తూ, పశ్చాత్తాప పడిన వారికి బాప్తిస్మమిచ్చాడు. కాని బాప్తిస్మమునొందుటకు యేసు తనవద్దకు వచ్చినప్పుడు, యోహాను ఆయనను మెస్సీయగా గుర్తించి, మెస్సీయ యొక్క చెప్పుల వారును కూడా విప్పుటకు తాను అర్హుడు కాదు అనే విషయాన్ని సూటిగా తెలిపాడు. యెషయా 44:3

మరియు యెహెజ్కేలు 39:29 వంటి పాత నిబంధన వాక్యభాగములలో ప్రవచింపబడినట్లుగా యేసు పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిస్తాడని యోహాను యేసును గూర్చి చెప్పాడు. చరిత్ర యొక్క ఆఖరి యుగము, అనగా దేవుని రక్షణ పరిపూర్ణంగా గుర్తింపబడగల ఆ కాలము, వచ్చింది అని దీని అర్థము.

> పాత నిబంధనలో, నిర్గమకాండము 19లో, ఇశ్రాయేలీయులు దేవుని మాటలను వినబోతున్నప్పుడు, లేదా దేవుడు సీనాయి పర్వతముపై దిగుతున్నప్పుడు, ప్రజలు తమ వస్త్రములను ఉదుగుకొని తమ్ముతాము పరిశుద్ధ పరచుకొనవలెనని వారికి తెలియజేయబడుటను గమనిస్తే ఆశ్చర్యం వేస్తుంది. కాబటి, దేవుని రాకకు, లేదా దేవుని ప్రత్యక్షతకు సిద్ధపాటులో భాగంగా ప్రజలు నిజముగా చేయు ఒక కార్యము శుద్ధీకరణ. కాగా మనము బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క ప్రకటనను చూస్తే, దేవుడు తీర్పులో వస్తున్నాడనియు, పశ్చాతాపము ద్వారా మరియు బాప్తిస్మము ద్వారా కూడా ప్రజలు తమ్ముతాము సిద్ధపరచుకొనవలెననియు యోహాను చెప్తున్నాడని మనకు తెలుస్తుంది.
>
> డా. డేవిడ్ రెడెలింగ్స్

> సువార్తల్లో, ప్రజలకు బాప్తిస్మమిస్తున్న యోహాను ఉన్నాడు. తదుపరి యేసు బాప్తిస్మము పొందుటకు యోహాను వద్దకు వచ్చెను. ఆయన ఎందుకు ఇలా చేశాడు? మారుమనస్సు పొంది రాజ్యము కొరకు సిద్ధపడమని యోహాను చెప్పుచున్నాడని నా ఆలోచన. యేసు మారుమనస్సు పొందాలా? స్పష్టముగా, అవసరము లేదు. ఆయన పాపములేని దేవుని కుమారుడు. అయితే యోహాను దగ్గర ఆయన బాప్తిస్మము ఎందుకు పొందాడు? మంచిది, రాజ్యము యొక్క ఆగమనము కొరకు యోహాను ఇస్తున్న బాప్తిస్మము సిద్ధపాటులో భాగంగా ఉన్నది అని గమనించడం ప్రాముఖ్యం. ఆయన ప్రజలను పశ్చాత్తాపపడుటకు, నమ్ముటకు పిలుస్తుండగా, రాజ్యము వస్తున్నది అని ఆయన ప్రకటించుచున్నాడు గనుక ఆయన ఇచ్చినది క్రైస్తవ బాప్తిస్మము వంటిది కాదు; రాజు రాబోవుతున్నాడు. వారు దానికొరకు సిద్ధపడి ఉండాలి. యోహానుచే బాప్తిస్మమునొందుటకు యేసు వచ్చుటలో, యేసు తన పరిచర్య ఆరంభమునకు వచ్చాడు. సువార్తలలో ఈ బాప్తిస్మము అనునది యేసు యొక్క పరిచర్య ఆరంభంలో సంభవిస్తుంది. మత్తయి మాటల ప్రకారం – నీతి యావత్తును జరిగించుటకు ఆయన మనతో గుర్తించుకొనుచున్నాడు. ఆయన పశ్చాత్తాప పడవలసియున్నది గనుక ఆయన బాప్తిస్మముపొందలేదు. ఆయన పాపియైయున్నాడు కాబట్టి పొందలేదు. ఆయన తన ప్రజలతో గుర్తించుకుంటున్నాడు గనుకనే పొందాడు. ఆయన తన బహిరంగ పరిచర్యను ఆరంభిస్తున్నాడు. తన జీవితములో మనకు ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు, మరియు ఇది చివరికి ఆయన మరణము, పునరుత్థానము మరియు ఆరోహణములకు దారితీసింది. కాబట్టి, యోహానుచే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బాప్తిస్మమునొందుటకు ఆయన వచ్చుటకు గల కారణము ఇదియే, ఒక విధముగా తన పరిచర్యను ఆరంభించడానికి, ఆయన చేయుచున్నదానిని ప్రారంభించడానికి, యోహాను ఎదురుచూచినది ఇప్పుడు ఆయనలో వచ్చింది అని చెప్పడానికి ఆయన బాప్తిస్మము నొందాడు. ఆ రాజ్యమును ప్రస్తుతము మనుగడలోనికి వచ్చునట్లు చేస్తున్నది ఆయనే.

డా. స్టీఫెన్ వెల్లుం

యోహాను యేసును గుర్తించడమును గూర్చి మనము ఇప్పటికే చూచాము గనుక, ఈ కథనములోని నాల్గవ మరియు అంతిమ భాగమునకు మనము తిరుగుదాము: లూకా 3:21-4:13లో యేసును దేవుని కుమారునిగా ధృవీకరించడం.

## దేవుని కుమారుని యొక్క ధృవీకరణలు

యేసు దేవుని కుమారుడు అని చెప్పుటకు లూకా అందిస్తున్న మూడు ధృవీకరణలను లూకా 3:21-22లో గల ఒక దైవిక ధృవీకరణతో ప్రారంభిస్తున్నాడు. లూకా 3:22 నుండి యేసు బాప్తిస్మమును గూర్చిన వివరణను వినండి:

> పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురమువలె ఆయనమీదికి దిగి వచ్చెను. అప్పుడునీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను (లూకా 3:22).

యేసు బాప్తిస్మము పొందినప్పుడు, ఆత్మ యొక్క దృశ్య ప్రత్యక్షత ద్వారా మరియు పరలోకము నుండి వచ్చిన ఆయన స్వరము ద్వారా యేసు తన కుమారుడు అని దేవుడు బహిరంగంగా ధృవీకరించాడు.

తరువాత, యేసు దేవుని కుమారుడు అని చెప్పుటకు లూకా వంశావళి ఆధారిత ధృవీకరణను లూకా 3:23-38లో ఇస్తున్నాడు.

మత్తయి వలెనే, దావీదు మరియు అబ్రాహాము అనువారి నీతిగల వంశములో నుండి లూకా యేసు యొక్క వంశావళిని జాడతీసాడు. కానీ మత్తయి వలె కాకుండా, లూకా తన నివేదికలో మానవాళి యొక్క నీతిగల వంశమును ఆదాము వరకు జాడతీసాడు. ఈ వంశావళి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలంటే, లూకా 3:38లో ఇది ముగుస్తున్న విధానమును ఒకసారి వినండి:

> కేయినాను ఎనోషుకు, ఎనోషు షేతుకు, షేతు ఆదాముకు, ఆదాము దేవునికి కుమారుడు (లూకా 3:38).

లూకా ఆదామును "దేవుని కుమారుడు" అని పిలిచాడు – ఈ అధ్యాయములన్నిటిలో యేసుకు ఇచ్చిన బిరుదు కూడా ఇదే. ఈ విధంగా, ఇతర క్రొత్త నిబంధన భాగములు చాలా సాధారణంగా బోధించే విషయాన్ని లూకా ఎత్తి చూపాడు. దేవుని కుమారునివలె, దేవుని మొదటి కుమారుడైన ఆదాము యొక్క ఉద్దేశమును నెరవేర్చునట్లు యేసు ఉద్దేశించబడ్డాడు. లేదా అపొస్తలుడైన పౌలు 1



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కొరింథీయులకు 15:45లో చెప్పినట్లుగా, యేసు “కడపటి ఆదాము.” ఆదాము ఈ భూమిపై దేవుని యొక్క సేవకుడైన రాజు, ఆయన దేవుని చిత్తమును చేయవలసినవానిగా ఉన్నాడు. కాని ఆయన సమూలంగా విఫలమయ్యాడు. కానీ ఆదాము విఫలమైన విషయములో జయించిన గొప్ప దేవుని కుమారుడు యేసు భూమిపైని సమస్త దేశములకు రక్షణను అందించాడు.

దేవుని కుమారునిగా యేసును గూర్చిన చివరి ధృవీకరణ తానే స్వయంగా చేసిన వ్యక్తిగత ధృవీకరణ, మరియు ఇది లూకా 4:1-13లో ఉంది.

ఇది అరణ్యములో యేసు అనుభవించిన శోధన కథనము. లూకా 4:1లో లూకా వ్రాసినట్లు, పరిశుద్ధాత్ముడు యేసును అరణ్యములోనికి నడిపించాడు, మరియు అక్కడ ఆయన సాతానుచే శోధించబడ్డాడు. రాయిని రొట్టెగా చేసికొనునట్లును, అపవాది నుండి దేశములపై అధికారమును స్వీకరించునట్లును, మరియు దేవాలయము పైనుండి తన్నుతాను క్రిందికి పడవేసికొనునట్లును ఆయన శోధింపబడ్డాడు. మరియు అపవాది ఈ శోధనలలో రెంటిని “నీవు దేవుని కుమారుడవైతే” అనే వెక్కిరింత మాటలతో మొదలెట్టింది. దీనికి స్పందిస్తూ, సాతాను యొక్క మూడు శోధనలను యేసు బలంగా తిరస్కరించాడు, మరియు ఒక నమ్మకమైన దేవుని కుమారుడు ఎలా ఉండాలో అని చెప్పుటకు పాత నిబంధన వాక్యములను కూడా ప్రయోగించాడు.

> అరణ్యములో ఆయన అపవాదిచే ఎదుర్కొనబడినప్పుడు అనేక కారణముల వలన యేసు బైబిలును ఉల్లేఖపరచాడు. మొదటిగా, యేసును నిజమైన దేవుని కుమారునిలా చిత్రీకరించడం మరియు చూపించడం సువార్త రచయితలు చేస్తున్న దానిలో ఒక భాగమైయున్నది. కాబట్టి, దేవునితో తనకున్న నిబంధన సహవాసము అనునది లేఖనములను ఆయన ఉల్లేఖనపరచుటకు గల ఒక కారణము. ఆయన లేఖనముల వద్దకు వెళుతూ సంగతులను క్రమములో పెట్టుటకు, తండ్రియైన దేవునితో తన అనుబంధంలో మరియు అపవాది యొక్క పరిమిత అధికారముతో తన అనుబంధంలో కూడా తన సొంత అధికారమును సరియైన దృక్పథంలో ఉంచుటకు తన నిబంధన సహవాసములోని వ్యక్తీకరణములలో నుండి ఉల్లేఖనపరుస్తున్నాడు. కాబట్టి ఆ నిబంధన సహవాసము యొక్క ప్రాధాన్యతను జ్ఞాపకము చేయడానికి, మరియు అపవాది నుండి వస్తున్న ఈ శోధనలను ఎదిరించుటకు తనకు సహాయపడేందుకు గాను మనుష్యుడు రొట్టెవలన మాత్రమే గాక దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును అని చెప్తున్నాడు. కాగా లేఖనములలోని ఒక భాగము నుండి, ప్రత్యేకంగా ద్వితీయోపదేశకాండము 6 నుండి 8 అధ్యాయములలో నుండి ఆయన ఉల్లేఖనపరచడం మనం చూస్తున్నాం, ఎందుకనగా దేవుని ప్రజల యొక్క అరణ్యయాత్ర అనుభవాలను గూర్చి, మరియు వారి హృదయములలో ఉన్నదానిని చూచుటకుగాను నిర్గమకాండములోని సమాజము యొక్క అరణ్య అనుభవము వారి హృదయములలో ఉన్నదానిని ఎలా పరీక్షించిందో మోషే తెలియజేశాడు. మరియు చాలా సాధారణమైనదే జరగడం మనం చూస్తాం, యేసు శోధన ఉదంతంలో ఆయన కుమారత్వమునకు గల పరీక్షలో, ఇశ్రాయేలు వారు

> విఫలమైయుండగా, యేసు మాత్రము సఫలమయ్యాడు. కాబట్టి ఈ శోధన కథనములో సువార్త రచయితలు మరియు యేసు పాత నిబంధనను ఉపయోగించిన విధానములో కూడా ఈ పోలికను మనం చూస్తాం.
>
> డా. గ్రెగ్ పెర్రీ

ఆదామును దేవుని కుమారుడని చెప్పే యేసు వంశావళి తరువాతనే ఇది వస్తుంది గనుక, ఆదికాండము 3వ అధ్యాయములోని ఆదాము శోధన కథనమునకు వ్యత్యాసముగా యేసు శోధనను గూర్చి లూకా కథనమును చూడాలి. ఆ కథనములో, ఏదెను తోటలో అపవాది ఆదామును శోధించగా ఆదాము పాపము చేసినప్పుడు, దేవుడు సృష్టిని శపించి మానవాళియంతటిని అరణ్యములో పడవేసాడు. దీనికి భిన్నంగా, అరణ్యములో యేసు శోధనను ఎదిరించాడు, కాబట్టి నమ్మకమైన దేవుని ప్రజలను తిరిగి పరదైసునకు తెచ్చే నమ్మకమైన దేవుని కుమారుడు యేసేయని ఇది ధృవీకరిస్తుంది.

యూదయ మరియు యొర్దాను ప్రాంతములలో యేసు యొక్క ఆరంభముల తరువాత, లూకా సువార్త యొక్క తరువాతి ప్రధాన భాగము గలిలయలో యేసు చేసిన సువార్తను గూర్చి నివేదిస్తుంది. ఈ భాగము మార్కు 4:14-9:50 వరకు విస్తరించింది.

## గలిలయలో యేసు పరిచర్య

తన సువార్తలోని ఈ భాగములో, యేసు యొక్క అద్భుతమైన శక్తి మరియు సువార్త ప్రకటనను గూర్చిన అనేక ఉదాహరణలను లూకా నివేదించాడు, మరియు దీని ద్వారా పాత నిబంధనలో వాగ్దానము చేయబడిన ఆత్మపూర్ణుడైన రక్షకుడు యేసేయని నిరూపించాడు.

గలిలయలో యేసు పరిచర్యను వివరించు లూకా యొక్క కథనమును అయిదు భాగములుగా విభజించవచ్చు: మొదటిది, నజరేతులోని యేసు ప్రసంగం; రెండవది, ఆయన బోధ మరియు అద్భుతకార్యములు; మూడవది, యేసు మరియు బాప్తిస్మమిచ్చు యోహానుల పాత్రలలో గల వ్యత్యాసాలు; నాల్గవది, అదనపు బోధ మరియు యేసు చేసిన అద్భుతకార్యములు; మరియు ఐదవది, పరిచర్య కొరకు యేసు పండ్రెండు మంది శిష్యులను సిద్ధపరచుట. ఈ భాగములన్నిటిని మనము చూద్దాము, మరియు లూకా 4:14-30లో నజరేతులో యేసు చేసిన మొదటి ప్రసంగంతో మొదలుపెట్టుదాము.

### నజరేతులో ప్రసంగము

సమాంతర సువార్తలు మూడు కూడా యేసు అద్భుతకరమైన శక్తిని మరియు గలిలయలోని తన పరిచర్య కాలములో చేసిన సువార్త ప్రకటనను ఉద్ఘాటిస్తున్నాయి. కానీ యేసు పరిచర్యలోని ఈ దశను యేసు స్వగ్రామమైన నజరేతులో ఆయన చేసిన మొదటి ప్రసంగంతో కలిపి చూపుతూ లూకా కొంచెం ప్రత్యేకముగా చెప్పాడు. విశ్రాంతి దినమందు యేసు సమాజ మందిరములో ఉన్నాడని మరియు యెషయా గ్రంథము ఆయన చేతికి ఇవ్వబడినట్లు లూకా నివేదించాడు. కాబట్టి, ఆయన యెషయా 61:1-2 చదివి ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు. లూకా 4:18-21లో యేసు ఏమి చదివి చెప్పాడో వినండి:

ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. . . ఆయన నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను (లూకా 4:18-21).

"నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని" ఆయన వారితో చెప్పినప్పుడు ఆయన యొక్క అర్థము ఏమిటంటే పాత నిబంధన అందించినది ఊహించినది ఇప్పుడు నేరవేర్చబడింది. అది హితవత్సరము యొక్క సంపూర్ణ అర్థము, 49వ సంవత్సరము లేదా 50వ సంవత్సరములో, మీరు లెక్కించేదానిని బట్టి, పాత నిబంధన ఇశ్రాయేలు, ప్రజలను తమ అప్పుల నుండి విడిపించి తమ పితరుల మాతృభూమి, వారి గోత్ర కేటాయింపులు, వారి కుటుంబీకులు ఇచ్చిన భూమిని మోషే మరియు యెహోషువ దినాల్లో వారికి తిరిగి ఇచ్చింది. విమోచన కొరకు పాత నిబంధనలోని ప్రాముఖ్యమైన, పెద్ద సంఘటనగా నిర్గమమును గూర్చి మనము ఆలోచన చేస్తే, పునరుద్ధరణ కొరకు హితవత్సరము దేవుని యొక్క ముఖ్యమైన నిబంధన అని కూడా మనము అర్థం చేసుకోవాలి. ఏలయనగా, మనము పతనమైన లోకములో నివాసము చేసినంత కాలము, విమోచన మనలను రక్షిస్తుంది, కాని పునరుద్ధరణ దేవుని విమోచనలో భాగము. కాబట్టి యేసు ఈ హితవత్సర సంకేతాలను చూపించబోతున్నాడు. ఆయన ప్రజలను దయ్యముల నుండి విడిపిస్తున్నాడు, సామాజిక కళంకము, లేదా సాంఘిక వర్గీకరణ నుండి వారిని విడిపిస్తున్నాడు మరియు ఆయన వారిని వారి సృష్టికర్త మరియు వారి తండ్రియైన దేవుని కొరకు పునరుద్ధరిస్తున్నాడు.

— రెవ. మైఖేల్ గ్లోడో

దేవుని రాజ్యము వచ్చుట ద్వారా దేవుని నమ్మకమైన ప్రజలందరికీ ఆయన రక్షణ లభిస్తుందని యెషయా ప్రవచించాడు. మరియు ఆ దినము వచ్చినదని యేసు ప్రకటించాడు. ఈ ఉల్లేఖనము యేసు యొక్క సంపూర్ణ పరిచర్యను వివరించడానికి లూకా యొక్క మౌలిక మాదిరిగా ఉన్నది: యేసే మెస్సీయ లేదా క్రీస్తు, ఆయన ప్రజలకు రక్షణ తెచ్చుట ద్వారా దేవుని రాజ్యమును ప్రకటిస్తాడని పాత నిబంధన ప్రవచించిన రక్షకుడు.

నజరేతులో యేసు ప్రసంగమును అనుబంధపరచిన తరువాత, లూకా 4:31-7:17లో యేసు యొక్క శక్తివంతమైన బోధన మరియు అద్భుతాలను గూర్చి అనేక ఉదాహరణలను లూకా నివేదించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## బోధన మరియు అద్భుతాలు

ఈ భాగములో, యెషయా 61:1-2 యొక్క ప్రవచనమును నెరవేర్చాడు గనుక యేసు నిజముగా మెస్సీయ అని లూకా విశదపరచాడు. లూకా 4:31-36లో యేసు అపవిత్రాత్మ నుండి విమోచన కలిగించాడు. 4:38-42లో ఆయన మరింత మందిని స్వస్థపరచాడు. మరియు లూకా 5:1-11లో ఆయన శిష్యులైన పేతురు, యాకోబు మరియు యోహానులను పిలచాడు.

మరియు తరువాత వచనములలో అదే పద్ధతిని మనము చూస్తాము, 5:12-15లో కుష్ఠురోగిని, మరియు 5:17-26లో పక్షవాయువు గలవానిని స్వస్థపరచుట మరియు తరువాత 5:27-32లో శిష్యుడైన లేవి లేదా మత్తయిని పిలచుట.

తరువాత వచనాలలో కూడా ఇదే విధమైన పద్ధతి పునరావృతం చేయబడుతుంది. అయితే స్వస్థతలకు బదులుగా, లూకా యేసు బోధనలను నమోదు చేశాడు. 5:33-39లో, ఆయన శారీరక ఉనికి ఉపవాసమును ముగించి ఆనందమును తెస్తుందని యేసు బోధించాడు. 6:11లో, విశ్రాంతి దినము స్వస్థపరచుటకు మరియు ప్రాణాలను రక్షించుటకు అని యేసు బోధించాడు. మరియు 6:12-16లో, ఆయన అనేకమంది శిష్యులలో పండ్రెండుగురిని ప్రత్యేక అపొస్తలులుగా ఎన్నుకున్నాడు, మరియు ఇశ్రాయేలు కొరకు ఒక క్రొత్త క్రమమును ఏర్పాటు చేసే బాధ్యత వారికి అప్పగించబడింది.

ఈ అద్భుతాలు మరియు బోధనల ద్వారా, తాను యెషయా ప్రవచించిన నిజమైన మెస్సీయయని యేసు నిరూపించాడు, ఎందుకంటే విమోచన, స్వస్థత, బాధ నుండి విడుదల రూపములో దేవుని దయను యేసు తీసుకొచ్చాడు.

తరువాత, లూకా 6:17-49లో యేసు ఇచ్చిన ఒక సుదీర్ఘ ఉపన్యాసమును లూకా నివేదించాడు. ఈ ఉపన్యాసము చాలాసార్లు యేసు యొక్క మైదాన ఉపన్యాసము అని సూచించబడుతుంది, మరియు దీనికి మత్తయి సువార్త 5-7లోని ఆయన యొక్క కొండ మీద ఉపన్యాసముకు చాలా సారూప్యతలు ఉన్నాయి.

> **మత్తయి మరియు లూకాకు మధ్యనున్న ఒక ఆసక్తికరమైన వ్యత్యాసము ఏమిటంటే, మత్తయి 5-7లో కొండమీద ఉపన్యాసము ఉంది మరియు లూకా 6లో అదే మైదాన ఉపన్యాసముగా పిలువబడుతుంది. ఇది అంతములేని చర్చలు మరియు వాదములకు దారితీస్తుంది. ఇవి ఒకటేనా, లేదా వేరా? రెండు విషయాలు చెప్పవలసిన అవసరత ఉంది. మొదట, ఆ సందర్భములో యేసు చెప్పినదానిలో ఒక చిన్న విషయమును గూర్చి మనము చర్చిస్తున్నామని మనకు తెలుసు. అంటే, మత్తయి 5-7 చదవండి మరియు అది గట్టిగా చదవడానికి నలభై నిమిషాలు పడుతుంది. యేసు గంటలు గంటలు మాట్లాడుతున్నాడు మరియు ఆయన బోధనను సంగ్రహించలేము. కాబట్టి, మనము సారంశమును చర్చిస్తున్నాము. కాబట్టి, మనము అదే సారంశము గూర్చి మాట్లాడుతున్నామా? అవును, బహుశా మనము అదే మాట్లాడుతున్నాము. చెప్పవలసిన మరొక విషయము ఏమిటంటే ఆ ప్రదేశము యొక్క భూగోళము నీకు తెలిస్తే, అది మనోహరంగా ఉంటుంది – కపెర్నహూము వెనుక పర్వతము ఉంది మరియు నీవు ఆ పర్వతములను చూచి, యేసు కూర్చున్నాడు మరియు ప్రజలు కొండమీద ఉన్నారు అని చెప్పవచ్చు.**

> అయితే వేరొక కోణములో నీవు దానిని చూస్తే, అది అగ్ని పర్వతము మీద నుండి నెమ్మదిగా మూడు వేల అడుగుల సముద్ర మట్టం వరకు క్రిందికి పడు జ్వాలాముఖి బండ వలె ఉన్నది. నీవు దానిని దూరం నుండి చూస్తే, వాస్తవముగా నీవు మరియు నేను మైదానము అని సూచించే ప్రాంతముగా ఉంటుంది. వారు వాలుగా ఉన్నారు మరియు వారు కొండ మీద ఉన్నారు. మరియు నేను నా కేకును తింటాను. కొండ మీద ఉపన్యాసములో, యేసు కొండపై కూర్చున్నాడు, మరియు మైదాన ఉపమానములో, అదే విధము ఉంటుంది, అది సమభూమి అని నేను చెబుతాను. ఇక్కడ అబ్బురపరచే ఒక చివరి విషయము ఉందని నా భావన – లూకా యేసుకు అందుబాటులో ఉన్న అభిప్రాయమును ఇవ్వాలనుకున్నాడు, గనుక యేసు మైదానములో, మనతో ఉన్నట్లు వివరించాడు. యేసు అధికారము గలవాడని మత్తయి మనకు చూపించాలనుకున్నాడు, సీనాయి పర్వతముపై మోషే ఉండినట్లు యేసు కొండపై ఉన్నాడు. మరియు మనము రెండు సమాధానములు కలిగియుండవచ్చని నా ఆలోచన.
>
> డా. పీటర్ వాల్కర్

మైదానపు ఉపన్యాసములో, యెషయా ప్రవచించిన అదే విధమైన తిరోగమనమును యేసు నొక్కి చెప్పాడు. బీదలు ఆశీర్వదించబడతారు. ఆకలిగొనిన వారు తృప్తిపరచబడతారు. దుఃఖపడువారు నవ్వుతారు. నిస్సహాయులకు దేవుడు సహాయము చేస్తాడు. అయితే సువార్త మరొక్క అడుగు ముందుకు వెళ్లింది. ఆశీర్వదించబడిన వారు ఆయనను వెంబడించాలని మరియు భూలోక ప్రమాణాలకు భిన్నంగా ఉన్న దేవుని రాజ్య విలువలకు మరియు ప్రమాణాలకు అనుగుణంగా జీవించాలని యేసు వారిని పిలచాడు. ఉదాహరణకు, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండుమని, మరియు మన శత్రువులను ద్వేషించుమని చెప్పే ప్రాపంచిక విలువలకు విరుద్ధంగా, పరదేశీయులను మరియు తమ శత్రువులను కూడా ప్రేమించుమని ఆయన వారిని పిలచాడు. కాబట్టి, రాజ్య సందేశము కేవలము ఒక ఆశీర్వాదము మాత్రమే కాదుగాని ఒక నైతిక బాధ్యత కూడా.

మైదానపు ఉపన్యాసము తరువాత, యేసు యెషయా ప్రవచనమును నెరవేర్చుచున్నాడనుటకు మరిన్ని రుజువులతో లూకా ఈ విభాగాన్ని ముగించాడు. లూకా 7:1-10లో యేసు శతాధిపతి యొక్క దాసుని స్వస్థపరచాడు. మరియు 7:11-16లో, నాయీను విధవరాలి యొక్క చనిపోయిన కుమారుణ్ణి తిరిగి లేపాడు.

గలిలయలోని యేసు పరిచర్యను గూర్చిన లూకా యొక్క తదుపరి కథనము, లూకా 7:18-50లో బాప్తిస్మమిచ్చు యోహానును కేంద్రముగా కలిగియున్న కథల సమూహమైయున్నది.

## బాప్తిస్మమిచ్చు యోహాను

బాప్తిస్మమిచ్చు యోహాను చెరపట్టబడిన తరువాత, ఆయన నిజముగా మెస్సీయా కాదా అని యేసును అడగడానికి ఆయన తన శిష్యులలో కొంతమందిని పంపాడు. ఆయన తాను చేసిన వాటిని వారికి జ్ఞాపకము చేస్తూ జవాబిచ్చాడు. యేసు అద్భుతాలు మరియు ప్రసంగము స్పష్టముగా యెషయా

61:1-2 యొక్క ప్రవచనాలను నెరవేర్చాయి, గనుక యేసు నిజముగా మెస్సీయ అని అవి రుజువుపరచాయి. లూకా 7:22లో యోహాను శిష్యులకు యేసు ఏమి చెప్పాడో వినండి:

> మీరు వెళ్లి, కన్నవాటిని విన్న వాటిని యోహానుకు తెలుపుడి: గ్రుడ్డివారు చూపు పొందు చున్నారు, కుంటివారు నడుచుచున్నారు, కుష్ఠ రోగులు శుద్ధులగుచున్నారు, చెవిటి వారు వినుచున్నారు, చనిపోయినవారు లేపబడుచున్నారు, బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది (లూకా 7:22).

యోహాను ప్రవక్తలలో గొప్పవాడు అని ధృవీకరించడం ద్వారా యేసు కొనసాగించాడు. అయితే యోహాను కూడా దేవుని రాజ్యములోని అతి తక్కువ వ్యక్తిని సరిపోలలేదు. ఆయన పాదాలు కడిగిన అనైతిక స్త్రీ యొక్క పాపమును యేసు క్షమించాడని వివరించుట ద్వారా ఈ విషయాన్ని లూకా 7:47-50లో ధృవీకరించాడు. క్షమాపణ కొరకు దేవుని ఎదుట చేసిన విజ్ఞాపనగా యోహాను ప్రజలకు మారుమనస్సు బాప్తిస్మమిచ్చాడు, కాని యేసు పాపులను క్షమించుట ద్వారా, రోగులను స్వస్థపరచుట ద్వారా, బీదలకు సువార్త ప్రకటించుట ద్వారా ప్రజల యొక్క ప్రస్తుత అనుభవములోకి దేవుని రాజ్యాన్ని తెచ్చాడు.

బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చిన కథనముల తరువాత, లూకా 8:1-56లో లూకా యేసు బోధన మరియు అద్భుతాలను మరి ఎక్కువగా నివేదించాడు.

### బోధనలు మరియు అద్భుతాలు

ఈ అదనపు బోధనలలో మరియు అద్భుతాలలో, యేసు దేవుని రాజ్య సువార్తపై దృష్టిపెట్టాడు. లూకా 8:1-15లో విత్తువాని ఉపమానము, మరియు లూకా 8:16-18లో దీప స్తంభపు ఉపమానము, విశ్వాసము మరియు విధేయతతో రాజ్య సువార్తకు స్పందించు ప్రాముఖ్యతను వివరిస్తుంది. లూకా 8:19-21లో ఈ అంశాలనే ఆయన పునరావృతం చేశాడు, ఆయన అలా చెప్పినప్పుడు దేవుని వాక్యమును విని విధేయత చూపినవారే అయన యొక్క నిజమైన కుటుంబ సభ్యులు.

తదుపరి, లూకా 8:22-56లో, యేసు తెచ్చే రక్షణను తెలియపరచు మరియు ధృవీకరించు అనేక అద్భుతాలను లూకా నివేదించాడు. యేసు తుఫానును గద్దించాడు, దయ్యమును వెళ్లగొట్టాడు, అనారోగ్య స్త్రీని స్వస్థపరచాడు, మరియు చనిపోయిన చిన్నదానిని లేపాడు.

చివరిగా, లూకా 9:1-50లో పండ్రెండుగురు శిష్యులను యేసు సిద్ధపరచు విధానమును నివేదించుట ద్వారా గలిలయలోని యేసు పరిచర్య కథనమును లూకా ముగించాడు.

### పండ్రెండుగురు అపొస్తలుల సిద్ధపాటు

మొదట, లూకా 9:1-9లో, స్వస్థపరచుటకు గాను మరియు సువార్త ప్రకటించుటకుగాను యేసు పండ్రెండుగురు శిష్యులను పంపించాడు. లూకా 6లో ప్రత్యేకముగా పంపించబడిన వారు వీరే. 9:10-17లో 5000 మందికి ఆహారము పెట్టుట ద్వారా ఆయన తన శక్తిని కనుపరచుకున్నాడు, ఆయన శక్తి మరియు మద్దతులో నమ్మకముంచుమని ఆయన అపొస్తులులకు బోధించాడు. ఈ సిద్ధపాట్లు లూకా 9:18-27లో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ముగిశాయి, సుదీర్ఘకాలముగా వేచి చూస్తున్న మెస్సీయ లేదా క్రీస్తు యేసే అని అపొస్తలులు అక్కడ ధృవీకరించరు.

పరిచర్య కొరకు, ప్రత్యేకముగా ఆయన పరలోకమునకు వెళ్లిపోయిన తరువాత వారు జరిగించు పరిచర్య కొరకు ఆయన అపొస్తులులను యేసు సిద్ధపరచుట కొనసాగించు విషయమును గూర్చి అనేక కథలను చెప్తూ లూకా ఈ భాగమును ముగించాడు. లూకా 9:28-36లో పేతురు, యాకోబు మరియు యోహానుల యెదుట యేసు రూపాంతరము చెందాడు, అక్కడ యేసు యెడల తమకున్న నిబద్ధతను ధృవీకరించడానికి తండ్రి పరలోకము నుండి మాట్లాడాడు. తరువాత 9:37-45లో, యేసు ఒక కష్టతరమైన ఆశ్చర్య కార్యమును చేశాడు, మరియు 9:46-50లో రాజ్యములో గొప్పతనమును గూర్చి బోధించాడు. ఈ కథనములన్నిటిలో, ఆయన అధికారమును గుర్తించునట్లు, ఆయన శక్తిపై ఆధారపడునట్లు, మరియు ఆయన నామమున విధేయులైన సేవకులుగా పరిచర్య చేయునట్లు యేసు వారిని సిద్ధపరచాడు, తద్వారా భూలోకములో ఆయన రాజ్యము యొక్క ప్రభావవంతమైన నాయకులుగా వారు ఉంటారు.

గలిలయలో యేసు పరిచర్య తరువాత, లూకా సువార్త యొక్క తదుపరి విస్తృత భాగము యెరూషలేముకు యేసు ప్రయాణమును వివరిస్తుంది. ఈ భాగము లూకా 9:51-19:27 వరకు వ్యాపించింది.

## యెరూషలేముకు యేసు ప్రయాణము

ఈ విభాగములో ఐదుమార్లు యెరూషలేముకు వెళ్లాలను యేసు సంకల్పమును లూకా ప్రస్తావించాడు: 9:51, 13:22, 17:11, 18:31, మరియు 19:28. ఒక ఉదాహరణగా, లూకా 18:31-32 వినండి:

> ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, "ఇదిగో యెరూషలేమునకు వెళ్లుచున్నాము; మనుష్యకుమారుని గూర్చి ప్రవక్తలచేత వ్రాయబడిన మాటలన్నియు నెర వేర్చబడును. ఆయన అన్యజనుల కప్పగింపబడును; వారు ఆయనను అపహసించి, అవమానపరచి, ఆయనమీద ఉమ్మి వేసి, ఆయనను కొరడాలతో కొట్టి చంపుదురు" (లూకా 18:31-32).

ఈ విధమైన వాక్యభాగాల ద్వారా, యెరూషలేములో చనిపోవలసిన అవసరత ఉన్నప్పటికీ కూడా ఆయన ప్రజలను రక్షించాలనే దేవుని ప్రణాళికకు యేసు కట్టుబడి ఉన్నట్లు లూకా స్పష్టం చేశాడు.

యెరూషలేముకు యేసు ప్రయాణమును గూర్చిన లూకా చర్చను నాలుగు ప్రధాన భాగాలుగా విభజించుదము: మొదట, శిష్యరిక స్వభావముపై యేసు బోధన; రెండవది, యేసుకు మరియు ఆయన ప్రతిపక్షమువారికి మధ్య పెరుగుతున్న విభేదాలను గూర్చిన లూకా నివేదన; మూడవది, శిష్యరికపు వెలను గూర్చిన యేసు బోధన; మరియు నాలుగవది, ఆయన ప్రజలను రక్షించాలనే దేవుని ప్రణాళికకు యేసు కట్టుబడి ఉండుట. లూకా 9:51-11:13లో ఉన్న శిష్యరికపు స్వభావముతో మొదలుపెడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## శిష్యరికపు స్వభావము

దేవుని రాజ్యమును నిర్మించాలని మరియు ఆయన ప్రజలను రక్షించాలని యేసు కలిగియుండిన నిబద్ధత సేవాదృక్పథముగల నాయకత్వము కొరకు ప్రత్యేకమైన అపొస్తులులను ఎన్నుకొని వారికి శిక్షణ ఇచ్చునట్లు ఆయనను పురికొల్పింది. లూకా 9:51-10:24లో, సువార్త చేయుటను ఆయన వారికి నేర్పించాడు మరియు జీవితము కష్టముగా ఉంటుందని వారిని హెచ్చరించాడు. అయితే వారిని పరిశుద్ధాత్మ శక్తి ద్వారా బలపరచాడు. ఈ సిద్ధపాటు తరువాత, ఆయన దర్శించాలనుకొనిన పట్టణాలకు సువార్త ప్రకటించుటకు ఆయన వారిని పంపించాడు.

దీని తరువాత, లూకా 10:25-11:13లో, శిష్యరికముకు సంబంధించిన మూడు అంశాలపై బోధించుట ద్వారా యేసు వారికి విస్తృత ప్రపంచ దృష్టికోణమును అందించాడు: పొరుగువారిని ప్రేమించుట, దేవుణ్ణి ప్రేమించుట, మరియు ప్రార్థన.

లూకా 10:27లో ప్రేమను గూర్చి తన బోధను ఈ విధముగా సంగ్రహించుట ద్వారా యేసు ప్రారంభించాడు.

> "నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణవివేకము తోను ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను" (లూకా 10:27).

ఇక్కడ, దేవునిని మరియు మన పొరుగు వారిని ఏ విధముగా ప్రేమించాలని పాత నిబంధన ధర్మశాస్త్రము మొత్తము బోధిస్తుందో వివరించుటకు యేసు ద్వితీయోపదేశకాండము 6:5 మరియు లేవీయకాండము 19:18ని ఉల్లేఖించాడు.

తరువాత రెండు పేరాలు ఈ ప్రేమ నియమము యొక్క రెండు భాగాలను వివరిస్తాయి. లూకా 10:29-37లో "మంచి సమరయుడు" అను ఉపమానము ఒకరి పొరుగువారిని ఏ విధంగా ప్రేమించాలో ఉదహరిస్తుంది. ఆ రెండు ప్రజల సమూహముల మధ్య ఉద్రిక్తత ఉన్నప్పటికీ, గాయపడిన ఇశ్రాయేలీయుడి యెడల తన పొరుగు ప్రేమను చూపించిన సమరయుని గూర్చి ప్రసిద్ధి చెందిన కథ ఇది. తరువాత, లూకా 10:38-42లో, యేసు మరియను ఎదుర్కొనిన విషయము దేవుణ్ణి ఎలా ప్రేమించాలో ఉదహరిస్తుంది. యేసు పాదాల చెంత కూర్చొని ఆయన బోధన ఆలకించుట ద్వారా, మన జీవితాల్లో ప్రథమ స్థానము ఇచ్చుట ద్వారా మరియు విధేయతగా ఆయనను ఆలకించుట ద్వారా మనము దేవుణ్ణి ప్రేమించాలని మరియ చూపించింది.

చివరిగా, లూకా 11:1-13లో ప్రార్థనను గూర్చిన యేసు బోధన దేవుని రాజ్య ఆశీర్వాదముల కొరకు మరియు బహుమానముల కొరకు నిజముగా ప్రార్థించుమని అపొస్తులులకు బోధించుట ద్వారా ఆయన హెచ్చరికలు ముగుస్తాయి.

> క్రైస్తవునికి ప్రార్థన అనేది చాలా ప్రాముఖ్యం. అది యేసు జీవితములో ప్రాముఖ్యమైన భాగము, మరియు ఆయన జీవిత మాదిరి ద్వారా దాని యొక్క ప్రాముఖ్యతను మనము చూడగలము. ఆయన పని – భారము ఎంత ఎక్కువగా ఉన్నదో, ఆయన అంత ఎక్కువ ప్రార్థన చేశాడు మరియు ఆయన విశ్రాంతి తీసుకొనునప్పుడు దేవుని శక్తిని చూశాడు. ఆత్మీయంగా పునరుద్ధరించబడుటకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎల్లప్పుడు తండ్రితో సంభాషించవలసిన అవసరతను ఆయన గ్రహించాడు. వారిలో ఒకరు తనకు ద్రోహం చేస్తారని తెలిసి కూడా ఆయన తన పండ్రెండుగురు శిష్యులను ఎన్నుకొనుటకు ముందు రాత్రంతయు ప్రార్థించాడు. వాస్తవానికి, ఆయన తన శిష్యులను ఎన్నుకొనినప్పుడు, ఆయన ముందున్న సిలువను చూస్తున్నాడు. యేసు ఈ అతి ప్రాముఖ్యమైన పరిచర్యను జరిగించుటకు ముందు రాత్రంతయు ప్రార్థించుటకు గల కారణములో ఇది ఒక భాగము. యేసు ప్రార్థనా జీవితము మనకు ఒక మాదిరి. తదుపరి, ఆయన శిష్యులు తమ అద్భుతమైన పని తరువాత తిరిగి వచ్చినప్పుడు, "తండ్రీ, ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగు చేసి పసిబాలురకు బయలు పరచినావని నిన్ను స్తుతించుచున్నాను" అని చెప్పుచూ యేసు తండ్రిని స్తుతించాడు. యేసు తండ్రిని స్తుతించాడు గనుక మనము కూడా ఆయనను స్తుతించాలి. యేసుకే ప్రార్థన చేసి స్తుతించవలసిన అవసరత ఉంటే, మనము మరింతగా చేయాలి. ఆయన పట్టబడుటకు ముందు, గెత్సెమనే తోటలో ఆయన ఎంతగానో ప్రార్థించాడు మరియు తుదకు, "నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్ద నుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే" అని పలికాడు. కాబట్టి యేసు తండ్రికి పరిపూర్ణ విధేయుడుగా ఉండుట మనము చూస్తాము. తండ్రితో ఆయనకున్న సంబంధమును బట్టి యేసు ప్రార్థించాడు, మరియు మానవాళి కొరకు తన విమోచనా ప్రణాళికను ముగించాలని ఆశించాడు. దేవుని పిల్లలముగా, మన ప్రార్థన మరియు తండ్రి యెడల మన విధేయత మన జీవితాలలో సంక్లిష్టమైనవి అని ఆయన మాదిరి మనకు బోధిస్తుంది.

డా. పీటర్ చావ్, అనువాదము

మంచిది, క్రైస్తవులకు ప్రార్థించడం ఎంతైనా అవసరం ఎందుకంటే మనము ప్రార్థించు ప్రతీసారి, క్రీస్తులో మనకున్న నమ్మకమునకు, సువార్తపై మనము ఆధారపడుతున్నామనుటకు ఇదొక వ్యక్తీకరణము. మనము ప్రార్థించుటకు ఏకైక కారణమైన యేసు మన పాపముల కొరకు మరణించాడు; దేవుని సింహాసనము యెదుట మనకు ప్రవేశము కలిగించాడు. యేసు మనకు మార్గము యేర్పరచాడు గనుక ప్రార్థనలో నమ్మకముగా కృపాసనము యొద్దకు మనము ధైర్యముగా చేరుకోవచ్చు. కాబట్టి, ప్రార్థన సువార్తను అభ్యసించుటతో సమానము అనేది మనము ప్రార్థించుటకు మొదటి కారణము. మనము ప్రార్థించుటకు రెండవ కారణము ప్రతీ విషయములో దేవునిపై ఆధారపడుతున్నమనుటకు వ్యక్తీకరణము. తన పిల్లలను ఆశీర్వదించుటకు ఇష్టపడే మన తండ్రిగా ఆయన యొద్దకు వచ్చి, మన అనుదిన ఆహారము కొరకు అడుగుతాము. కాని ఇది మనము దేవుణ్ణి ఆరాధించే, ఆయన విలువను వ్యక్తపరచే, పూజించే, సంభాషించే మార్గముగా ఉంది. నిరంతరం ప్రార్థనలో ఉండుటలో ఈ వాస్తవికత ఉందని బైబిలు

మాట్లాడుతుంది, మరియు అనుదినము దేవుని ఉనికి కలిగి నడుస్తాము, ఆయన దేవుడనియు మరియు మన జీవితాలో ఆయన ప్రముఖుడను ఆలోచనతో మనము ఉంటాము.

డా. కే. ఎరిక్ థోయెన్స్

జాన్ వెస్లీ ప్రార్థనను దేవునికి దగ్గరగా నడిపించే కృపకు ప్రధాన మార్గమని పిలచాడు. వాస్తవానికి, క్రైస్తవ్య చరిత్రను నీవు చూచినట్లైతే లేఖనమును చదువుట మరియు ప్రార్థించుట అనేవి రెండు ప్రధానమైన ఆత్మీయ శిక్షణలు. ప్రార్థన ఎందుకు చాలా ప్రాముఖ్యమైనదంటే అది దేవునితో సన్నిహిత సంబంధమును కలిగిస్తుంది, క్రైస్తవ్యము దానిని పెంపొందించుకోడానికి ఉద్దేశించినది. మనము ప్రార్థించినప్పుడు, మనము దేవునితో మాట్లడుచున్నాము, దేవుడు మనకు ఏమి చెప్పదలచాడో ఆలకిస్తున్నాము, మరియు మనము వినిన దానికి స్పందిస్తున్నాము. అది సంబంధముకు ఆధారము. సంబంధము కలిగి ఉండాలని దేవుడు మన నుండి నిజాముగా కోరుచున్నాడు. దేవుడు వాస్తవానికి తోటలో నడుస్తూ ఆదాము హవ్వలతో సహవాసము కొరకు చూస్తున్న ఆదికాండముకు తిరిగి వెళ్లండి. ప్రార్థన దేవునితో నడచుటకు మరియు మాట్లాడుటకు మార్గముగా ఉంది. “ఆయన నాతో నడుస్తాడు, మాట్లాడుతాడు మరియు నేను ఆయన సొంతమని నాకు చెబుతాడు” అను పాత పాట ఉంది. నా భావన ఏమిటంటే, నీవు ప్రార్థించునప్పుడు క్రైస్తవ్యము ఉద్దేశించిన దానియొక్క కేంద్రమును నీవు పొందుతున్నావు, ఎందుకంటే అది అనుబంధకరమైనది.

డా. స్టీవ్ హార్పర్

యేసు శిష్యరికపు స్వభావమును గూర్చి బోధించిన తరువాత, యేసు మరియు యూదు నాయకుల మధ్య వివాదమును గూర్చి లూకా 11:14-15:32లో లూకా నొక్కి చెప్పాడు.

## పెరుగుతున్న వివాదము

ఆయన ప్రయాణములోని ఈ భాగములో, కనీసము మూడు కారణములను బట్టి యేసు యూదు నాయకత్వమును ఉద్దేశపూర్వకముగా వ్యతిరేకించాడు. మొదట, దేవుని ప్రజలపై వారి యొక్క బలహీన నాయకత్వమును ఆయన గద్దించాడు. రెండవది, తన సొంతరాజ్యములోకి ప్రజలను పిలవాలని ఆయన ఆశించాడు. మరియు మూడవది, యెరూషలేములో వారాయనను సిలువవేయాలని కోరాడు తద్వారా ఆయన తన ప్రజల పాపాల కొరకు ప్రాయశ్చిత్తము చేయగలడు మరియు వారిపై రాజ్యాధికారము పొందగలడు.

ఉదాహరణకు, లూకా 11:14-28లో, యేసు "దయ్యములకు అధిపతి" అని యూదులు ప్రకటించారు. మరియు వచనములు 29-53లో యేసు వారి దుష్టత్వమును ఖండించి, వారిపై శాపవచనములను ప్రకటించుచూ స్పందించాడు.

లూకా 12:1-3లో, పరిసయ్యులవలె వేషధారులుగా ఉండవద్దని యేసు సమూహములను హెచ్చరించాడు. వచనములు 4-21లో, ఆయన యూదుల సమాజమందిర ఆచారాలు, పాలకులు మరియు అధికారులపై దాడి చేశాడు. వచనములు 22-32లో, దేవుని రాజ్యమును వెదకు ప్రతియొక్కరి అవసరాలను దేవుడు తీర్చుతాడని ఆయన నొక్కి చెప్పాడు గనుక యూదు నాయకత్వము వంటి ఇహలోక సంపదను వారు వెదకాల్సిన అవసరత లేదు. మరియు వచనములు 33-59లో, రాజ్యమును హత్తుకొనని వారి నుండి ఆయన అనుచరులు ఖచ్చితముగా వ్యతిరేకతను ఎదుర్కొంటారని యేసు హెచ్చరించాడు.

లూకా 13:1-9లో, ఇశ్రాయేలీయులందరు తమ పాపములను ఒప్పుకోవాలని చెబుతూ యూదు నాయకత్వమును యేసు తరచు వ్యతిరేకించాడు. తదుపరి వచనములు 10-17లో, విశ్రాంతి దినమందు కుంటివాడిని స్వస్థపరచుట ద్వారా వివాదమును పెంచాడు, అది సమాజమందిరపు పాలకులకు బాగా కోపం తెప్పించింది. మరియు వచనములు 18-30లో, ప్రధాన యూదు నాయకత్వమును మరియు వారి అనుచరులను స్పష్టముగా ఖండిస్తూ, దేవుని రాజ్యములో ప్రవేశిస్తాము అని ఆశించిన చాలామంది ప్రవేశించరు అని యేసు బోధించాడు. చివరిగా, వచనములు 31-35లో, యేసుకు మరియు ఆయనను చంపడానికి ప్రయత్నిస్తున్న యూదుల రాజైన హేరోదుకు మధ్య ఉద్రిక్తత పెరుగుతుందని లూకా నివేదించాడు.

లూకా 14లో, యేసు యూదు నాయకత్వమును మరింత ఆగ్రహింపజేశాడు. వచనములు 1-24లో, ఆయన విశ్రాంతి దినమందు ఒక వ్యక్తిని బాగుచేశాడు, ఆపై యూదు నాయకుల యొక్క ప్రాపంచిక విలువలను విమర్శించాడు – వారిలో ఒకరు కూడా దేవుని రాజ్యాన్ని పొందుకోలేరని సూచించాడు. తరువాత 25-34 వచనాలలో, ఆయనను వ్యతిరేకించు వారి నుండి ఎదుర్కొనే సంఘర్షణ ఫలితంగా ఈ జీవితంలో వారు అన్నియు కోల్పోతారని యేసు ఆయన అనుచరులను హెచ్చరించాడు.

15:1-2లోని ఉపోద్ఘాతము తరువాత, పోగొట్టుకొనిన విషయాలను గూర్చిన ఉపమానముల ద్వారా యేసు మరలా యూదు నాయకులతో వివాదము కొనసాగించాడు: తప్పిపోయిన గొర్రె, పోయిన నాణెము, మరియు తప్పిపోయిన కుమారుడు. ప్రతి కథలో, పరిసయ్యులు మరియు ధర్మశాస్త్రోపదేశకుల యొక్క వేషధారణను తిరస్కరించి, ప్రపంచములో తప్పిపోయన పాపులలో దేవుడు తన పిల్లలను కనుగొనినప్పుడు ఆనందించాలని యేసు తన ప్రజలకు పిలుపునిచ్చాడు.

శిష్యరికపు స్వభావమును మరియు యూదు నాయకులతో పెరుగుతున్న వివాదమును గూర్చిన యేసు బోధనను నివేదించిన తరువాత, లూకా 16:1-18:30లో యెరూషలేముకు యేసు చేసిన ప్రయాణముగూర్చిన కథనము యొక్క దృష్టిని శిష్యరికపు వెల పైకి లూకా మళ్లించాడు.

### శిష్యరికపు వెల

ఆయన రాజ్యములో ప్రజల జీవితాలు ఆయన జీవిత పద్ధతి ప్రకారముగా మలచబడతాయని ఆయన అనుచరులు అర్థము చేసుకోవాలని యేసు ఆశించాడు. వారు ఇహలోక నాయకుల ద్వారా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

హింసించబడతారు, మరియు దేవునికి నమ్మకముగా ఉండుటకు కష్టపడతారు. 16:1 నుండి 17:10 వరకు, శిష్యరికము అనగా మనకు కలిగినదంతయు దేవుని స్వాస్థ్యముగా భావించి, పరిచారకులుగా ఆయన మనకిచ్చిన బాధ్యతను అంగీకరించి పరిపూర్ణముగా ఆయన ఉద్దేశముల కొరకు ఉపయోగించడం అని యేసు బోధించాడు. ఇహలోక ఆశీర్వాదాలు అవరోధములుగా ఉంటాయని, నిజమైన సువార్తను గుర్తించకుండ మరియు అంగీకరించకుండ ధనికులను అభ్యంతరపెడతాయని కూడా ఆయన హెచ్చరించాడు. చివరిగా, ఆయన విశ్వాసము మరియు మారుమనస్సును ప్రోత్సహించి, మనమెంత మంచి చేసిననూ, మనము చేయు అత్యుత్తమమైనది కూడా దేవుడు కోరుకొనిన దానికంటే ఎక్కువ కాదని భరోసా ఇచ్చాడు.

17:11-18:8లో, యేసు ఈ లోకము మీదికి వచ్చు తుది తీర్పుపై దృష్టిపెట్టాడు. ఈ జీవితములో మనము పొందుకొను మంచి యీవులు; ఆరోగ్యము, సంపద, మరియు న్యాయము వంటివి దేవుని మంచితనాన్ని చూడడానికి కరణమౌతాయి, మరియు ఈ జీవితములో వాటితో మనలను దీవించాలని మనము ప్రార్థించాలి. అయితే అవి తుది తీర్పులో నాశనమవడానికే నిర్ణయించబడ్డాయి. నిజమైన సంపద, ఆరోగ్యము, మరియు న్యాయము కేవలము దేవుని శాశ్వత రాజ్యములో బహుమానములుగా వస్తాయి, కాబట్టి మన నిరీక్షణ అక్కడే ఉండాలి.

ఈ ఆలోచనలకు అనుగుణంగా, విధేయులు మాత్రమే దేవుని క్షమాపణను, ఆశీర్వాదమును మరియు నిత్యజీవమును పొందుతారు గనుక లూకా 18:9-30లో విధేయత యొక్క అవసరతను గూర్చి నొక్కి చెప్పుచూ యేసు ఈ విభాగమును ముగించాడు.

లూకా 18:31-19:27లో తన ప్రజలను రక్షించాలనే దేవుని ప్రణాళికపై ఆయన నిబద్ధతను నొక్కి చెప్పుచూ యేసు యొక్క యెరూషలేము ప్రయాణమును గూర్చిన నివేదికను లూకా ముగించాడు.

## యేసు యొక్క నిబద్ధత

దేవుని ప్రణాళికపై యేసు తన నిబద్ధతను చూపించిన మొదటి విధానము ఏమనగా లూకా 18:31-34లో తన మరణమును గూర్చి తెలియపరచుట. ఆయన ప్రజలను రక్షించుటకు తాను చనిపోవాలని యేసుకు తెలుసు, మరియు తన తండ్రి ప్రణాళికను అనుసరించాలని ఆయన నిశ్చయించుకున్నాడు.

దీనిని అనుసరించి, లూకా 18:35-43లో ఆయన స్వస్థపరచిన గ్రుడ్డివాడు, లూకా 19:1-10లో ఆయన పిలచిన సుంకపు గుత్తదారుడైన జక్కయ్య వంటి ప్రజలను ఆశీర్వదించుట ద్వారా దేవుని విమోచనా ప్రణాళిక యెడల యేసు తన నిబద్ధతను చూపించాడు. ఈ ప్రజలు సమాజములో తీవ్రముగా తిరస్కరించబడ్డారు. అయితే యెషయా 61:1-2 యొక్క వాగ్దానములకు అనుగుణంగా, దేవుని రాజ్యములో వారు గొప్ప స్వాస్థ్యమును పొందుకోబోతున్నారు. లూకా 19:1-10లో జక్కయ్యను గూర్చి యేసు చెప్పినట్లుగా,

> **ఇతడును అబ్రాహాము కుమారుడే; ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను (లూకా 19:9-10).**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చివరిగా, లూకా 19:11-27లో, దూరమున ఉన్నప్పుడు తన ధనమును దాసులకు అప్పగించిన రాజును గూర్చి యేసు ఒక ఉపమానము చెప్పాడు. మనకు దేవుని రాజ్యములో స్వాస్థ్యము కావాలంటే, యేసు వలెనే మనము కూడా దేవుని ప్రణాళిక యెడల నిబద్ధత కలిగియుండాలని ఈ ఉపమానము తెలియజేస్తుంది.

యెరూషలేముకు యేసు ప్రయాణమును గూర్చి వివరించిన పిదప, యెరూషలేములో యేసు యొక్క పరిచర్యను లూకా నివేదించాడు. ఇది లూకా సువార్తలో ఐదవ ప్రధాన భాగము, మరియు ఇది 19:28 నుండి 21:38 వరకు వ్యాపించింది.

## యెరూషలేము మరియు సమీప ప్రాంతములలో యేసు యొక్క పరిచర్య

యెరూషలేములో యేసు యొక్క పరిచర్యను గూర్చిన లూకా నివేదిక, యేసు యెరూషలేములో ప్రవేశించుచుండగా జనసమూహము స్తుతులతో కేకలువేయుచు ఆయనను ఆహ్వానించిన సంఘటనతో లూకా 19:28-44లో ఆరంభమౌతుంది.

ఆయన పట్టణములో ప్రవేశించిన తరువాత, యేసు యొక్క మొదటి క్రియ విక్రయధారులను పారద్రోలి దేవాలయమును శుద్ధిచేయుట. ఈ సంఘటన లూకా 19:45-46లో కనిపిస్తుంది. ఈ శుద్ధీకరణ యూదు ఆరాధనను మరియు జీవితమును భ్రష్టుపట్టించిన పాపాత్మకమైన పద్ధతులను ఖండించింది మరియు తద్వారా యూదు నాయకత్వాన్ని బాగా అవమానించింది.

> క్రొత్త నిబంధనలో అనేక బోధనలను అర్థము చేసుకొనుటకు పాత నిబంధన చారిత్రిక నేపథ్యము అవసరమైనట్లే యేసు యొక్క దేవాలయపు శుద్ధీకరణ సంఘటనలను అర్థం చేసుకొనుటకు కూడా అది అవసరము. మనము పాత నిబంధనను పరిశీలించాలి. 1 రాజులు గ్రంథము, అధ్యాయము 8, దేవాలయము ప్రతిష్ఠ గురించి నివేదిస్తుంది. దేవాలయము అనేక సంవత్సరాలుగా నిర్మాణములో ఉంది. అది సమాప్తమైన తరువాత, రాజైన సొలొమోను మరియు ఇశ్రాయేలీయులు దేవాలయమును ప్రతిష్ఠపరచుటకు వచ్చారు. రాజైన సొలొమోను ఈలాగు దేవునికి ప్రార్థించెను, "నీ దాసుడనైన నేనును నీ జనులైన ఇశ్రాయేలీయులును ఈ స్థలముతట్టు తిరిగి ప్రార్థన చేయునప్పుడెల్ల, నీ నివాసస్థానమైన ఆకాశమందు విని మా విన్నపము అంగీకరించుము; వినునప్పుడెల్ల మమ్మును క్షమించుము." అంతేకాక, దేవుని గొప్ప పేరు వినిన, పరదేశులు దూరదేశము నుండి వచ్చి ప్రార్థన చేసినయెడల, దేవుడు వారి ప్రార్థనలు వింటాడు తద్వారా లోకములోని ప్రజలందరు దేవుని నామము ఎరిగి ఆయనను వేడుకుంటారు మరియు దేవాలయము దేవుని నామఘనతకు కట్టించబడినదని తెలుసుకొంటారని కూడా రాజైన సొలొమోను ప్రార్థించాడు. కాబట్టి, యేసు కాలములో, మతాధికారులు దేవాలయమును దొంగల గుహగా చేసినప్పుడు, దేవాలయము దేవుని నామముతో ముడిపడి ఉన్నందున అది దేవుని నామమును కించపరిచింది. తదుపరి, యేసు దేవాలయమును శుద్ధి చేసినప్పుడు, అక్కడ ఒక చిహ్నార్థకం ఉంది. యేసు నిజమైన మరియు తుది



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవాలయము గనుక దేవాలయము ఆయనను సూచిస్తుంది. మనము యేసు నామములో తండ్రికి ప్రార్థిస్తాము గనుక ప్రార్థించుటకు వచ్చు అన్ని దేశాలకు యేసు నిజమైన దేవాలయముగా ఉన్నాడు. కాబట్టి, పాత నిబంధనలో నుండి దేవాలయమును మనము అర్థము చేసుకుంటే, యేసు దేవాలయమును శుద్ధిచేసే ప్రాముఖ్యతను మరియు దేవుని రాజ్యము రావడానికి గల దాని సంబంధమును మనం చూడవచ్చు.

డా. పీటర్ చావ్, అనువాదము

యేసు ఎక్కువగా కలత చెందిన విషయమేమిటంటే దేవాలయపు ప్రాంగణము, అన్యజనుల ప్రాంగణము, వారు సృష్టికర్త యొక్క సమక్షమునకు రావడానికి ప్రాప్యత కలిగే ప్రదేశము, మరియు అది రాజ్యాలు రాగలిగే ప్రదేశము. యూదులకే కేటాయించబడిన లోపల భాగములోనికి వారు వెళ్లకూడదు, కాని బయట ప్రాంగణము రాజ్యాలకు, అన్యులకు చెందినది. వారు అక్కడకి వచ్చి ప్రార్థన చేసుకోవచ్చు. మనము ఏమి చూస్తున్నామంటే అక్కడ ప్రార్థించుటకు స్థానము లేదు. వాస్తవముగా అన్యులకు ఉద్దేశించబడిన స్థలము అక్కడ లేదు. కాబట్టి మనము చూస్తున్న దేమిటంటే యేసు దేవాలయమును పునరుద్ధరిస్తున్నాడు, మరియు రాజ్యాలు వచ్చి ప్రార్థన చేసుకొనునట్లు ఆ స్థలమును ఖాళీ చేస్తూ ఆ స్థలము యొక్క పని తీరును పునరుద్ధరిస్తున్నాడు.

డా. గ్రెగ్ పెర్రీ

మనము లూకా 19:47-21:38లో చదువునట్లుగా, యేసు తరువాత రోజుల్లో ఆలయ ప్రాంగణములో బోధిస్తూ, దేవుని రాజ్యమును గూర్చి మాట్లాడాడు. ఈ సమయములో, అయన తమ ఆచారాలను ఖండించుట కొనసాగించుచుండగా మరియు వారాయన అధికారమును సవాలు చేయుట కొనసాగించుచుండగా యూదు నాయకులతో ఆయన యొక్క వివాదము తీవ్ర రూపము దాల్చింది. లూకా 20:20లో శాస్త్రులు మరియు ప్రధాన యాజకులు ఏమి చేశారో వినండి:

> వారాయనను కనిపెట్టుచు, అధిపతి వశమునకును అధికారమునకును ఆయనను అప్పగించుటకై ఆయన మాటలయందు తప్పు పట్టవలెనని, తాము నీతిమంతులని అనిపించుకొను వేగుల వారిని ఆయన యొద్దకు పంపిరి (లూకా 20:20).

దుష్టులు ఆయనను పట్టుకొనుటకు కుట్ర చేయుచున్నంత మాత్రాన యేసు సత్యమును ప్రకటించుట మానలేదు. బదులుగా, బహిరంగముగా ఆయన వారిని గద్దించాడు. లూకా 20:46-47లో ఆయన జనసమూహముతో చెప్పినట్లుగా:

> శాస్త్రులను గూర్చి జాగ్రత్తపడుడి. నిలువుటంగీలు ధరించుకొని తిరుగగోరుచు సంతవీధులలో వందనములను, సమాజమందిరములలో అగ్రపీఠములను, విందులలో అగ్ర స్థానములను కోరుదురు. వారు విధవరాండ్ర యిండ్లను దిగమింగుచు, మాయవేషముగా దీర్ఘప్రార్థనలు చేయుదురు. వారు మరి విశేషముగా శిక్ష పొందుదురని తన శిష్యులతో చెప్పెను (లూకా 20:46-47).

యేసు యెరూషలేమును సమీపిస్తుండగా, ఇశ్రాయేలు తమను రక్షించే మెస్సీయగా ఆయనను అంగీకరించకపోవుట పట్టణ నాశనమును ప్రకటించుటకు దారితీసింది. ఈ విపత్తు కూడా గొప్ప తీర్పుకు ఒక ఛాయగా మాత్రమే ఉంటుంది. అంత్య దినమందు, యేసు మహిమలో వచ్చినప్పుడు, ప్రతియొక్కరు ఆయన యెదుట లెక్క అప్పగించాలి. ఈ కారణముచే, ఆయన యెడల విధేయత చూపుటకు మరియు ఆయన రాకడ కొరకు కనిపెట్టుటకు ప్రతియుగములోని ఆయన శిష్యులను యేసు పిలుచుచున్నాడు.

యెరూషలేములో యేసు పరిచర్యను గూర్చి నివేదించిన తరువాత, లూకా సువార్త యొక్క చివరి ప్రధాన భాగమును మనము చూస్తాము: లూకా 22:1-24:53లో యెరూషలేము వెలుపల యేసు సిలువ మరియు పునరుత్థానమును గూర్చిన కథనము.

## యేసు సిలువ మరియు పునరుత్థానము

తన సువార్తలోని ఈ భాగములో, యేసు తన ప్రజలకు రక్షణను ఎలా సాధించాడో లూకా వివరించాడు. తన్నుతాను ప్రాయశ్చిత్త బలిగా అర్పించుకొనుట ద్వారా ఆయన తన పరలోక తండ్రి ప్రణాళికను నెరవేర్చాడు. ఆయన తన తండ్రియైన దావీదు సింహాసనమును బహుమతిగా పొందాడు, తద్వారా ఇప్పుడు తన ప్రజలను వారి రాజుగా పాలించుచున్నాడు.

యేసు సిలువ మరియు పునరుత్థానమును గూర్చిన లూకా నివేదికను రెండు భాగములుగా విభాగించవచ్చును: యేసు అప్పగించబడుట, విచారణ, మరణము, పునరుత్థానము మరియు ఆరోహణము. మొదట లూకా 22:1-23:56లో యేసు అప్పగించబడుట, విచారణ, మరియు మరణమును చూద్దాము.

### అప్పగించబడుట, విచారణ, మరియ మరణము

యేసు అప్పగించబడుట, విచారణ మరియు మరణమును గూర్చిన నివేదన లూకా 22:1-6లో యేసును మోసము చేయలనిన కుట్రతో మొదలౌతుంది. తదుపరి, 7-38 వచనాల్లో నివేదించబడిన ప్రభు భోజనము సమయములో, యూదా మోసము చేస్తాడని యేసు తెలియజేశాడు, అదే విధముగా పేతురు కూడా ఆయనను అనుసరించిన విషయమును తిరస్కరిస్తాడను వాస్తవమును కూడా తెలియజేశాడు. ఈ అంధకార ప్రకటనలకు మధ్యలో, రాజ్యములో శిష్యుల యొక్క స్థానమును మరియు ఈ సంఘటనలన్నిటిపై ఆయన నియంత్రణను ఆయన ధృవీకరించాడు.

ప్రభు భోజనము తరువాత, లూకా 22:39-46లో ఒలీవ కొండపై యేసు యొక్క ప్రార్థన మనకు కనిపిస్తుంది. చెమట రక్తపు బిందువుగా ఉన్నదను వాస్తవము ద్వారా మరియు సాధ్యమైతే, తండ్రి సిలువను తప్పించుకొనునట్లు చేస్తాడను ఆయన కోరికను బట్టి చూస్తే ఈ ప్రార్థన సమయములో యేసు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తీవ్రమైన వేదనలో ఉన్నాడు. కానీ వీటన్నిటిలో, యేసు పరలోకపు తండ్రి యెడల ఆయనకున్న బలమైన నమ్మకములోగాని, లేదా తండ్రి ప్రణాళికపై ఆయన నిబద్ధతలోగాని ఎప్పుడు సందిగ్ధముగా లేడు.

లూకా 22:47-53లో యేసు అప్పగించబడుట, 54-62 వచనాల్లోని పేతురు తిరస్కరణ, అదే విధముగా 22:63-23:25లోని యూదు నాయకులు, పిలాతు మరియు హేరోదు యెదుట యేసు యొక్క విచారణలను ప్రారంభిస్తుంది. హేరోదు మరియు పిలాతు ఇద్దరూ మరణానికి పాత్రుడు అని చెప్పు రోముకు వ్యతిరేకముగా చేసిన నేరాలకు యేసును నిర్దోషిగా కనుగొన్నారు. అయితే, పిలాతు యూదు నాయకులు మరియు ప్రజల ఒత్తిడికి గురై, నిర్దోషియైన యేసును సిలువ వేయుమని శిక్ష విధించాడు.

> ఆయన జనసమూహము యెదుట పిలాతుతో ఉండగా, జనసమూహము ఆయనను సిలువవేసి బరబ్బాను విడిపించుమని కేకలువేసినప్పుడు, ఆయన విచారణ మరియు మరణముకు జనసమూహము స్పందించిన తీరును ప్రజలు సువార్తల్లో చదివినప్పుడు వారు కొన్నిసార్లు కలవరపడతారు. ఒక సమాధానమేమిటంటే మానవ పాపము యొక్క లోతును, ప్రజలు పాపులను విషయమును, మరియు మనము అన్యాయముకు పాత్రులమని మనము జ్ఞాపకము చేసుకోవాలి. మరియు మనము జనసమూహము యొక్క అభిప్రాయముల వలయములో పడిపోయి తప్పు చేసే అవకాశం ఉంది, ఎందుకంటే ఆ సమయములో ఇది మనకు చాలా సౌకర్యవంతంగా లేదా అత్యంత ప్రాచుర్యం పొందేలా అనిపిస్తుంది లేదా – మనము పడిపోయి తప్పు చేస్తాము. యేసు విచారణలో కూడా బహుశా అది ఉందేమో అని నా భావన. మనస్సులో ఉంచుకొనవలసిన మరొక్క విషయం ఏమిటంటే అక్కడ ఉన్న జనసమూహము బహుశా యేసుకు వ్యతిరేకముగా ఉన్న పరిసయ్యులతో అంగీకరించిన జనసమూహము. యేసుకు భయపడిన ప్రధాన యాజకులు; రోమీయులు తమ అధికారమును తీసివేస్తారని వారు భయపడ్డారు; వారు యేసును ఏమియు చేయకపోతే రాజకీయంగా రోమీయులతో ఇబ్బందులకు గురౌతారు. కాబట్టి, ఒక వైపు వారి యొక్క పిరికి పనులు ఉన్నాయి. ధైర్యము కలిగిన పరిసయ్యుల యొక్క తప్పుదోవ పట్టించే చర్యలు ఉన్నాయి, కాని యేసును వ్యతిరేకించుటలో వారు వేదాంతపరంగా తప్పుదారి పట్టించారు మరియు ఆ కారణముచే యేసును వదిలించుకోవాలని చూచారు. కాబట్టి అక్కడ కూడుకొనిన జనము ప్రజలందరి ప్రతినిధులు కాదుగాని వారు యేసును వ్యతిరేకించేవారిని అంగీకరించి ఎన్నుకొనబడిన సమూహము మాత్రమే. ఆదిమ క్రైస్తవులంతా, సంఘ ఆరంభ దినాల్లో యూదులు, అపొస్తలులు యూదులే, యేసు కూడా యూదుడే, మరియు యేసు యెడల సానుకూలంగా ఉన్న యూదులు చాలామంది ఉన్నారని మనము జ్ఞాపకము చేసుకోవాలి. సిలువ చెంత ఆయన మరణము కొరకు కేకలు వేసినవారు బహుశా ఆయన పరిచర్య కాలములో యేసు ఎదుర్కొనిన ఒక చిన్న సమూహము కావచ్చును.

డా. ఫ్రాంక్ థెయిల్మాన్

ఆసక్తికరంగా, యేసు అప్పగించబడుట మరియు విచారణను గూర్చిన లూకా కథనము రాబోవు యేసు మరణముపై దృష్టి పెట్టదుగాని, క్రీస్తుగా ఆయన గుర్తింపుపై దృష్టిపెడుతుంది. లూకా 22:67-70లో యేసు మరియు యూదు నాయకుల మధ్య ఈ సంభాషణను వినండి:

> **“నీవు క్రీస్తువైతే మాతో చెప్పుమనిరి.” అందుకాయన, “నేను మీతో చెప్పిన యెడల మీరు నమ్మరు. . . ఇది మొదలుకొని మనుష్యకుమారుడు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడగునని వారితో చెప్పెను.” అందుకు వారందరు అట్లయితే “నీవు దేవుని కుమారుడవా?” అని అడుగగా ఆయన “మీరన్నట్టు నేనే ఆయనను” అని వారితో చెప్పెను (లూకా 22:67-70).**

ఈ వాక్యభాగములో, యేసు తన్నుతాను క్రీస్తుగా, మనుష్యకుమారునిగా, మరియు దేవుని కుమారునిగా గుర్తించుకున్నాడు. ఈ పదాలన్నియు పాత నిబంధనలో ప్రవచించబడిన మెస్సీయ ఈయనే అను సత్యమును సూచిస్తున్నాయి.

ఆయన విచారణ తరువాత, లూకా 23:26-49లో యేసు సిలువను గూర్చి వివరించబడింది. 43 మరియు 46 వచనాల్లో, యేసు సిలువలో మాట్లాడిన రెండు మాటలను లూకా ఉల్లేఖించాడు అవి ఏ ఇతర సువార్త రచయిత కూడా మన కొరకు వ్రాయలేదు. ఈ మాటలు లూకా తన సువార్తలో పదే పదే చెప్పిన రెండు అంశాలను నొక్కి చెప్తాయి: మొదట, యేసు నిస్సహాయుల యెడల కనికరముతో నిండిపోయాడు; మరియు రెండవది, ఈ సంఘటలన్నిటిపై నియంత్రణ కలిగిన తన తండ్రిని యేసు నమ్మాడు. లూకా 23:43లో, యేసు సిలువలో తన ప్రక్కనున్న దొంగను ఈ పదాలతో ఆదరిస్తూ కనికరముతో స్పందించాడు:

> **నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను (లూకా 23:43).**

మరియు వచనము 46లో, యేసు నమ్మకముతో ఇలా చెప్పుచూ తండ్రికి కేకలు వేసెను:

> **తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను (లూకా 23:46).**

మరణముకు ముందు మన ప్రభువు యొక్క తుది గడియలు ఇతరుల యెడల కనికరముతో మరియు తండ్రి యెడల నమ్మకముతో నిండాయని లూకా స్పష్టము చేశాడు. తదుపరి, లూకా 23:50-56లో, తొలిచిన రాతి సమాధిలో యేసు సమాధి చేయబడిన కథనమును లూకా అందించాడు, సమాధి కొరకు ఆయన శరీరము సిద్ధపరచబడలేదు ఎందుకంటే విశ్రాంతి దినము మొదలౌబోతుంది.

లూకా యొక్క హింసించబడుతున్న పాఠకులు యేసు యొక్క శ్రమలతో తమను తాము గుర్తించుకున్నారు అను విషయమును చూడడం అంత కష్టము కాదు. వారేమి హింసను అనుభవించుచున్ననూ, యేసు తీవ్రముగా అనుభవించాడు. మరియు వారి కొరకు ఆయన ఇంకెంత చేశాడో. వారి ప్రభువు శ్రమనొందుటకు మరియు వారి కొరకు చనిపోవుటకు కూడా ఇష్టపడుతుంటే,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఖచ్చితముగా వారు ఆయన కొరకు బాధననుభవించి ఆయన కొరకు చనిపోవాలి. అయితే ఇది కేవలము అరువు కాదు. యేసు తన విధేయత మరియు శ్రమకు బహుమానము పొందినట్లుగానే, ఆయన విధేయులైన అనుచరులు కూడా తమ శ్రమలకు బహుమానము నొందుతారు.

చివరిగా, యేసు అప్పగించబడుట, విచారణ, మరియు మరణమును గూర్చిన సంఘటనలను వివరించిన తరువాత, లూకా 24:1-53లో యేసు యొక్క పునరుత్థానము మరియు ఆరోహణమును గూర్చిన కథనముతో లూకా తన సువార్తను ముగించాడు.

## పునరుత్థానము మరియు ఆరోహణము

లూకా 24:1-2లో యేసు యొక్క ఖాళీ సమాధిని కనుగొనుటను, దూతను, మరియు తన శిష్యుల యొక్క ఆశ్చర్యకరమైన అపనమ్మకమును గూర్చి లూకా నివేదించాడు. ఆయన మునుపు చెప్పిన రీతిగానే , యేసు మరణము నుండి తిరిగి లేచాడు. యేసు తనకొరకు మరియు ఆయనయెడల నమ్మకముంచిన వారందరి కొరకు మరణమును జయించాడు.

తరువాత ఆ దినమందే, ఎమ్మాయి మార్గములో యేసు ఇద్దరి శిష్యులను కలుసుకొనిన విషయమును లూకా 24:13-35 చెప్తుంది. ఆయన పరిచర్య మరియు పునరుత్థాన వెలుగులో పాత నిబంధన గ్రంథమును చదవాలని ఆయన వారికి బోధించాడు. బైబిలు నివేదించిన ప్రతిదీ యేసును మరియు ఆయన విమోచన పరిచర్యను సూచిస్తుంది.

తదుపరి, లూకా 24:36-49లో, యేసు శిష్యులకు అగుపడి ఈ సంఘటనలను గూర్చి సాక్ష్యమియ్యుడని వారిని ప్రోత్సహించాడు. మారుమనస్సు మరియు పాపక్షమాపణను గూర్చిన సువార్తను అన్ని రాజ్యములకు ప్రకటించుట ద్వారా ఆయన పరిచర్యను కొనసాగించుమని ఆయన వారికి చెప్పాడు. తదుపరి ఈ పని కొరకు వారిని శక్తివంతము చేయుటకు యేసు పరిశుద్ధాత్మను పంపిస్తానని వాగ్దానము చేయుటతో లూకా తన రెండవ రచనయైన అపొస్తలుల కార్యములకు వేదికను ఏర్పాటు చేశాడు.

యేసు శరీరముతో పరలోకముకు ఆరోహణమయ్యాడని చెప్తూ 24:50-53లో లూకా తన సువార్తను ముగించాడు. ఈ అద్భుత కార్యముకు ప్రతిస్పందనగా, శిష్యులు దేవునిని ఆరాధించి, స్తుతించి, ఆనందించారు. లూకా 2:10లో దూత ప్రకటించిన సంతోషకరమైన సువర్తమానము చివరికి దేవుని ప్రజలకు వచ్చింది. తిరిగి లేచిన యేసు, జయశాలియైన ప్రభువు వారి రక్షకుడైయున్నాడు.

యేసును వెంబడించుటలో వారు సరైన నిర్ణయము తీసుకున్నారని అన్యులకు నిశ్చయత కలిగించడానికి లూకా వ్రాశాడు. ఆయన సువార్త యొక్క ఆకృతి మరియు విషయ సూచిక ద్వారా, యేసు జీవితములోని ప్రతి విషయమును ఆయన రాజ్యమును స్థాపించాలను దేవుని ప్రణాళికలో భాగముగా లూకా చూపించాడు. రక్షణను గూర్చిన యెషయా ప్రవచనమును నెరవేర్చడానికి వచ్చిన దేవుని కుమారుడు మరియు దావీదు కుమారుడు ఆయనే. రాజ్యాలన్నిటిని తన ఆధిపత్యములోకి తీసుకొనివచ్చు కృప మరియు కరుణగల ఆపులేని శక్తి యేసే. ఆయన నిజముగా దేవుని రాజ్యమును ఆరంభించాడు. మానవ జాతి యొక్క కుటుంబాలన్నిటికి నిజముగా రక్షణ నిచ్చువాడు ఆయనే. మరియు ఆయన తనకు నమ్మకముగా ఉన్న ప్రతియొక్కరిని రక్షిస్తాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లూకా సువార్త యొక్క నేపథ్యము, ఆకృతి మరియు విషయ సూచికను చర్చించిన పిమ్మట, మన చివరి అంశమును చర్చించుటకు ఇప్పుడు మనము సిద్ధముగా ఉన్నాము. మన పాఠములోని ఈ భాగములో, లూకా ఉద్ఘాటించిన ముఖ్య అంశాలు కొన్నింటిని మనము విశదీకరించుదాము.

## ముఖ్య అంశాలు

సాధరణంగా, సమాంతర సువార్తలు మూడు — మత్తయి, మార్కు, మరియు లూకా — ఒకే కేంద్ర అంశమును పంచుకుంటాయని చెప్పవచ్చు. యేసు దేవుని రాజ్యమును తెచ్చు క్రీస్తుగా ఉన్నాడు. కాని ఈ సువార్తల్లో ప్రతిఒక్కటి ఈ కేంద్ర అంశమును వివిధ రకాలుగా చర్చిస్తుంది. కాబట్టి, లూకా సువార్తలోని ఈ భావనను మనము విశదీకరిస్తుండగా, రక్షణగా దేవుని రాజ్యమును గూర్చి లూకా ఇచ్చిన వివరణపై మన దృష్టిని కేంద్రీకరించుదము.

కాపాడు, రక్షించు, రక్షణ అను పదాలను లూకా 25 మార్లు ఉపయోగించాడు — ఇతర సువార్త రచయితల కంటే ఎక్కువగా ఉపయోగించాడు. క్రీస్తులేని మన నిరాశ పరిస్థితిని, మరియు విమోచన పొందాలనే మన అవసరతను ఆయన నొక్కి చెప్పాడు. మరియు దేవుని రాజ్యము మన గొప్ప రక్షణ అని ఆయన బోధించాడు.

రక్షణ అను పదము పాత నిబంధన యొక్క మెస్సీయత్వ నిరీక్షణలో లోతుగా నాటబడింది. దీనిని మనము చెడు యొక్క దౌర్జన్యము నుండి విమోచనగా మరియు పాపముకు వ్యతిరేకముగా దేవుని తీర్పు నుండి విమోచనగా నిర్వచించవచ్చు. పాత నిబంధన అంతయూ, మరియు ప్రత్యేకముగా ప్రవక్తలలో, మెస్సీయ పాప ప్రభావము నుండి, మరియు దాని ఉనికి నుండి తుదకు రక్షణ తెస్తాడని దేవుడు ఆయన ప్రజలకు బోధించాడు.

రక్షణపై లూకా యొక్క ఉద్ఘాటనకు అనుగుణంగా, లూకా సువార్తలోని ప్రధాన అంశములపై మన చర్చను క్రీస్తు రక్షణ కార్యము యొక్క విభిన్న కోణములకు అనుగుణంగా మూడు భాగాలుగా విభజించవచ్చు. మొదట, వ్యక్తిగత రక్షణను గూర్చిన లూకా వర్ణనను మనము పరిశీలించుదము. రెండవది, దేవుని మన రక్షకునిగా ఆయన చిత్రీకరించిన విధమును మనము చూద్దాము. మరియు మూడవది, రక్షించబడిన వివిధ ప్రజలను అవలోకనము చేద్దాము. రక్షణను గూర్చి లూకా ఇచ్చిన వర్ణనతో ఆరంభించుదము.

### రక్షణను గూర్చిన వర్ణన

ఆయన సువార్తయందంతట, వ్యక్తిగత రక్షణ అనునది ముఖ్యముగా ప్రజల పరిస్థితులను తారుమారు చేయుట అని లూకా చూపించాడు. అది వ్యక్తులను మరియు దేవుని యెదుట వారి స్థానములను మార్చుతుంది, మరియు తలరాతను మారుస్తుంది తద్వారా శపించబడుటకు బదులుగా వారు ఆశీర్వదించబడతారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనమందరము పాపులుగా జన్మించాము. ఫలితంగా, మనము దేవునిచే ఖండించబడి నిత్యనాశనము వైపు వెళ్తున్నాము. అయితే సువార్త మనకు పాపక్షమాపణను ఇస్తుంది, తద్వారా దేవుడు మనలను ఖండించడానికి ఎటువంటి కారణము లేదు. లూకా చాలాసార్లు చెప్పినట్లుగా, రక్షణ మనకు మరియు దేవునికి మధ్య సమాధానమును కలిగిస్తుంది. మన యొక్క నూతన స్థితిలో, యేసు వచ్చి భూమిని సంపూర్ణము చేసినప్పుడు స్వాస్థ్యముగా వచ్చే దేవుని రాజ్య నిత్యాశీర్వాదములు మనకు లభిస్తాయి. ఆ నూతన భూమిలో, అనారోగ్యము లేదా మరణము లేదా దౌర్బల్యము లేదా బాధ ఉండదు. ప్రస్తుతం మన జీవితాలు ఎలా ఉన్ననూ, రాబోయే లోకములో మనము ధనవంతులముగా మరియు ఆధిక్యము గలవరిగా ఉంటాము.

> పరపతి లేని సమూహములపై యేసు ప్రత్యేక శ్రద్ధ వహిస్తాడని లూకా సువార్త పాఠకులు తరచు గమనించారు: యేసు జీవితము మరియు పరిచర్య యొక్క సాంఘిక నేపథ్యములో స్త్రీలు, పిల్లలు మరియు అన్యజనులు. దీనికి ఒక లోతైన వేదాంత కారణము ఉందని నా భావన, మరియు శక్తిలేనివారికి ప్రయోజనమును చేకూర్చే విషయములో దేవుని అంతిమ పరిపాలనను లూకా అర్థం చేసుకున్నాడు. ఫలితార్థముగా, శక్తివంతమైనవారికి ప్రతికూలత, మరియు పాత్రల తారుమారు అగుట. ఇప్పుడు, వాస్తవానికి, ఈ పాత్రల తిరోగమనము సువార్తలకు లేదా క్రొత్త నిబంధనకు లేదా రాకడశాస్త్రము లేదా చివరి దినాలకు మాత్రమే పరిమితం కాదు, కాని “దేవుని రాజ్యము సమీపించినది” అనునది వాస్తవికత అని మీకు తెలుసు. బైబిలులోని ప్రత్యక్షత అంతటిలో ఇది మనకు కనిపిస్తుంది. వాస్తవానికి ద్వితీయ పుత్రులు జ్యేష్ఠ పుత్రుల కంటే ముందుగా ఎన్నుకొనబడతారని ఆదికాండములో మనము పదే పదే గమనిస్తాము. ఇది ఊహజనికముల యొక్క తిరోగమనము. ఇది లూకాకు సంబంధించి పాత నిబంధనలో నీవు కలిగియున్న అంచనాల తిరోగమనమును గూర్చిన ఒక ఉదాహరణ మాత్రమే, మరియు అది క్రొత్త నిబంధనలో మనకున్న అంచనాల యొక్క తిరోగమనమునకు, ముఖ్యముగా శక్తివంతులు మరియు శక్తిహీనుల యొక్క తిరోగమనమునకు ముగింపుగాను, నెరవేర్పుగాను ఉందని నేననుకుంటాను.
>
> డా. డేవిడ్ బౌర్

లూకా 7లో మీరు దానిని జ్ఞాపకము చేసుకోవచ్చు, యేసు నిజముగా మెస్సీయా కాదా అని అడగడానికి బాప్తిస్మమిచ్చు యోహాను దూతలను పంపించాడు. యెషయా 61:1-2కి తాత్పర్య వివరణ ఇచ్చుచూ యేసు సమాధానమిచ్చాడు – ఆయన బహిరంగ పరిచర్య ఆరంభములో యూదుల సమాజ మందిరములో ఇదే వాక్యభాగమును ఆయన చదివాడు. లూకా 7:22లో యేసు ఇచ్చిన సమాధానం మరొకసారి వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> గ్రుడ్డివారు చూపు పొందుచున్నారు, కుంటివారు నడుచుచున్నారు, కుష్ఠ రోగులు శుద్ధులగుచున్నారు, చెవిటి వారు వినుచున్నారు, చనిపోయినవారు లేపబడుచున్నారు, బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది (లూకా 7:22).

యేసు ఇక్కడ ప్రస్తావించినవన్నీ రక్షణ రూపముగాను, చెడు పరిస్థితుల నుండి మంచి పరిస్థితులకు మారుటగాను ఉన్నవి.

నూతన భూమిలో, ఈ చెడు పరిస్థితులు పరిపూర్ణంగా తొలగించబడతాయి. మరియు ఇప్పుడు కూడా, రక్షణ ఆ శాశ్వత ఆశీర్వాదముల ఛాయను మనకిస్తుంది. కాని రక్షణ యొక్క గొప్ప తిరోగమనాలు మన బాహ్య పరిస్థితులకు పరిమితం కాదు. లోపల కూడా అవి మనలను మార్చుతాయి. లూకా 6:27-36లో యేసు చెప్పినట్లుగా:

> మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును ద్వేషించువారికి మేలు చేయుడి, మిమ్మును శపించువారిని దీవించుడి, మిమ్మును బాధించువారికొరకు ప్రార్థనచేయుడి. . . మీ శత్రువులను ప్రేమించుడి, మేలుచేయుడి, అప్పు ఇయ్యుడి. అప్పుడు మీ ఫలము గొప్పదైయుండును, మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు. ఆయన, కృతజ్ఞతలేనివారియెడలను దుష్టుల యెడలను ఉపకారియై యున్నాడు. కాబట్టి మీ తండ్రి కనికరముగలవాడై యున్నట్టు మీరును కని కరముగలవారై యుండుడి (లూకా 6:27-36).

దేవుని రాజ్య ఆశీర్వాదాలు కేవలము బాహ్య పరిస్థితులను మాత్రమే మార్చవు. రక్షించబడినవారి ప్రవర్తనను మరియు దృక్పథాలను కూడా మార్చుతాయి. బాహ్య తిరోగమనాలతో పాటుగా, ఈ అంతరంగ తిరోగమనాలు ప్రస్తుత ప్రపంచములో పాక్షికంగా మరియు రాబోయే ప్రపంచములో సంపూర్ణముగా వ్యక్తమౌతాయి. ఇప్పుడు, మనము పరిశుద్ధాత్మ ద్వారా నివసిస్తున్నందున భిన్నంగా ఆలోచనను మరియు పనులను చేస్తాము, ఒక నూతన కన్నులతో ప్రపంచమును చూస్తాము. ఈ మార్పులు పరలోకములో కూడా కొనసాగుతాయి, అక్కడ మనము పాపము యొక్క ఉనికి, అవినీతి మరియు పాప పరిణామాల నుండి పూర్తిగా విముక్తి పొందుతాము. మరియు యేసు తిరిగి వచ్చి మనకు నూతన భూమిలో నూతన శరీరమును ఇచ్చినప్పుడు అవి సంపూర్ణమౌతాయి.

లూకా సువార్తలో రక్షణకు సరైన స్పందన ఆనందం అని ఎందుకు పదే పదే చెప్పబడిందో ఈ రక్షణాశీర్వాదాలు వివరిస్తాయి. దీనిని మనము చూడగల ఒక మార్గమేదనగా లూకా నివేదించిన అనేక పాటలు, లూకా 1:68-79లో జకర్యా పాట, లూకా 1:46-55లో మరియ పాట, మరియు లూకా 2:29-32లో సుమెయోను పాట. రక్షణలో ఆనందం అనునది లూకా 1:14లో జెకర్యాకు ఇవ్వబడిన సందేశము, లూకా 2:10-11లో గొర్రెల కాపరులకు ప్రకటించబడిన సంతోషకరమైన శుభవర్తమానము వంటి దూతల ప్రకటనల్లో చెప్పబడింది. లూకా 15లో తప్పిపోయిన గొర్రె, పోయిన నాణెము మరియు తప్పిపోయిన కుమారుని గూర్చిన యేసు ఉపమానముల్లో ఆనందము అనేది స్థిరమైన అంశము. లూకా 6:21-23లో ఆనందకరమైన ప్రతిస్పందనను యేసు ఇలా సంగ్రహించాడు:

> ఇప్పుడు ఏడ్చుచున్న మీరు ధన్యులు, మీరు నవ్వుదురు. . .ఆ దినమందు మీరు సంతోషించి గంతులు వేయుడి (లూకా 21-23).

మనకు ఆనందం కలిగించడానికి దేవుడు రక్షణను ఉద్దేశించాడు. మన పాపములు కొట్టివేయబడినవి – ఆయనతో మనకు సమాధాన సంబంధము ఉంది – రాజ్య ఆశీర్వాదాలకు మనము వారసులము గనుక మనము ఆనందించాలని ఆయన కోరాడు. ఈ అంశము లూకాకు చాలా ప్రాముఖ్యమైనది గనుక దీనితోనే ఆయన తన సువార్తను ముగించాడు. లూకా 24:52-53 వినండి, అక్కడ యేసు పరలోకముకు ఆరోహణమైనప్పుడు శిష్యులు ఏమి చేశారో ఆయన నివేదించాడు.

> వారు మహా ఆనందముతో యెరూషలేముకు తిరిగి వెళ్లారు. యెడతెగక దేవాలయములో ఉండి దేవుని స్తోత్రము చేయుచుండిరి (లూకా 24:52-53).

> ఆయన ఎవరో అని దేవునిని మనము చూచినప్పుడు, యెహోవా ఉత్తముడని మనము రుచి చూచి తెలుసుకున్నప్పుడు, అది ఆనందము కలుగజేయాలి, అది సంతోషం కలిగించాలి. నేను నా భార్యకు పూలు తెచ్చి "ఇవిగో పూలు, నేను వీటిని నీకు ఇవ్వదలచాను హనీ" అని చెప్పినప్పుడు, అది కాదు ఆమెకు కావలసినది. నేను ఆమెను ఘనపరచుచున్నాను గనుక దాన్ని నేను ఆనందము మరియు సంతోషముతో చేయాలి. కాబట్టి దేవుని యెడల మన ఆనందం దేవుడు నిజముగా ఉన్నాడని తెలుసుకొనే ప్రాథమిక వ్యక్తీకరణ అవుతుంది. కాబట్టి దేవునిలో ఆనందించుట, దేవునిలో సంతోషించుట, ఆయనలో తృప్తిపొందుచున్నామనే భావన క్రైస్తవ జీవితంలో చాలా ప్రధానమైనది.
>
> డా. కే. ఎరిక్ థోయెన్స్

రక్షణను గూర్చిన ఈ వర్ణనను మనస్సులో ఉంచుకొని, మన యొక్క రెండవ ప్రధాన అంశమును చూద్దాము: రక్షకునిగా దేవుడు అను విషయము మీద లూకా చూపిన ఉద్ఘాటన.

## రక్షకునిగా దేవుడు

దేవుడు మన రక్షకుడను విషయమును మనము మూడు దశల్లో చూద్దాము. రక్షణ దేవుని శక్తి ద్వారా, దేవుని ప్రణాళిక ద్వారా, మరియు దేవుని కుమారుని ద్వారా వస్తుందని మనము చూద్దాము. రక్షణ దేవుని శక్తి ద్వారా వస్తుంది అను వాస్తవమును మొదటిగా చూద్దాము.

### దేవుని శక్తి

దేవుడు ఆయన ప్రజలను రక్షించే రక్షకుడు అను పాత నిబంధన ఆలోచనను లూకా సువార్త తరచూ ప్రతిధ్వనిస్తుంది. ఉదాహరణకు, లూకా ఆరంభ అధ్యాయాల్లో ఒక ప్రబలమైన అంశము పుస్తకమంతటికీ వేదికను ఏర్పాటు చేస్తుంది. లూకా 1:47లో దేవుడు ఆమె యొక్క రక్షకుడు గనుక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియ ఆనందించింది. లూకా 1:68-70లో దేవుడు తీసుకువచ్చే రక్షణ పాట జెకర్యా పాడాడు. మరియు లూకా 2:29-32లో సుమెయోను శిశువును పట్టుకొనినప్పుడు ఏమి చెప్పాడో వినండి:

> నాథా, యిప్పుడు నీ మాటచొప్పున సమాధానముతో నీ దాసుని పోనిచ్చుచున్నావు; రక్షణ నేను కన్నులార చూచితిని (2:29-32).

సుమెయోను దేవునిని నాథా – గ్రీకులో *డెస్పోటా* — అని సంబోధించాడు మరియు దేవుని శక్తి మరియు సృష్టియంతటిపై ఆయన అధికారమును ఆరోపించాడు. "నీ రక్షణ" అను పదము ద్వారా దేవుడు రక్షణను తెచ్చుటకు తన శక్తిని ఉపయోగించుచున్నాడని సుమెయోను సూచించాడు.

మరియు ఇదే అంశము లూకా సువార్త అంతటా కొనసాగుతుంది. ఉదాహరణకు, లూకా 3:6లో భూమియంతటిని ఆయన శక్తితో పునరుద్ధరించు సందర్భములో బాప్తిస్మమిచ్చు యోహాను దేవుని రక్షణను ప్రకటించాడు. మరియు లూకా 18:26-27లో, రక్షణ మనుష్యులకు అసాధ్యము, కాని దేవునికి సమస్తము సాధ్యమని యేసు బోధించాడు.

దేవుడు సమస్తమును నియంత్రించుచున్నాడు అను విషయాన్ని తన పాఠకులు అర్థం చేసుకోవాలని లూకా ఆశించాడు. కాబట్టి, మానవ శక్తి, వివేచన, నిర్ణయము, లేదా సంపద ద్వారా రక్షణ నెరవేర్చబడదు. రక్షణ దేవునికి చెందినది. అది ఆయన పని, ఆయన శక్తి ద్వారా నెరవేర్చబడుతుంది. ఆయన తీర్పు నుండి ప్రజలను తప్పించగలిగే అధికారం కేవలము దేవునికే ఉంది. ప్రజల అంతరంగములను మార్చగలిగే అధికారం కేవలము దేవునికే ఉంది. తన రాజ్యాన్ని భువికి తెచ్చే శక్తి దేవునికి మాత్రమే ఉంది. తన ప్రజలకు ఆ రాజ్య ఆశీర్వాదాలను బహుమానంగా ఇచ్చే సామర్థ్యం దేవునికి మాత్రమే ఉంది.

రక్షణ దేవుని శక్తి ద్వారా వస్తుంది అని ఉద్ఘాటించుటతో పాటుగా, రక్షణ దేవుని ప్రణాళికలో ఒక భాగమని కూడా లూకా చెప్పాడు.

## దేవుని ప్రణాళిక

ఉదాహరణకు, లూకా 4లో యేసు తన పరిచర్యను ఆరంభించినప్పుడు, ఆయన యెషయా 61:1-2 నుండి చదివాడు. ఆ సమయములోనే మరియు ఆ ప్రదేశములోనే ఆ ప్రవచనమును నెరవేర్చుతున్నానని చెప్పుచూ జనసమూహమును ఆయన ఆశ్చర్యపరచాడు. మరియు, పాత నిబంధనలోని దేవుని వాగ్దానాలను యేసు జీవితము నెరవేర్చిన సంఘటనలను చూపిస్తూ రక్షణ దేవుని ప్రణాళికయై ఉంది అని లూకా మిగిలిన తన సువార్తయంతటిలో నిరూపించాడు. లూకా 24:44లోని ఆయన పరిచర్య ముగింపు సమయములో యేసు మాటలను వినండి:

> మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడిన వన్నియు నెరవేరవలెను (లూకా 24:44).

యేసు ద్వారా దేవుడు నెరవేర్చుచున్న రక్షణను గూర్చి పాత నిబంధన అంతయు మాట్లాడుతుంది. ఈ విధముగా ఆయన ప్రజలను రక్షించాలన్నదే దేవుని ప్రణాళిక.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రక్షణ దేవుని ప్రణాళికను నెరవేర్చుతుంది అని లూకా చూపించిన మరొక విధానము ఏమనగా, దేవుడు కార్యములు జరగడానికి వాటిని నియమించాడు లేదా ఆశించాడు గనుక యేసు చేసిన కార్యములు అవసరమైనవి అని తరచు ఎత్తి చూపుట. ఒక ఉదాహరణగా, లూకా 9:22లో యేసు తన బాధ మరియు మరణమును గూర్చి వివరించిన విధానము వినండి:

> మనుష్యకుమారుడు బహు శ్రమలు పొంది, పెద్దల చేతను ప్రధాన యాజకులచేతను శాస్త్రులచేతను విసర్జింపబడి, చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యము (లూకా 9:22).

ఏమి జరుగబోతుందో యేసు వివరించినప్పుడు గమనించండి, ఆయన "అగత్యము," అను పదము ఉపయోగించాడు, అది *డెయ్* అను గ్రీకు పదమును అనువదిస్తుంది, అనగా "ఇది అవసరము" అని అర్థం. అది ఎందుకు అగత్యము? అది దేవుడు కోరాడు గనుక. యేసుకు జరిగిన ప్రతిదీ తన ప్రజలను రక్షించే దేవుని ప్రాచీన ప్రణాళికలో భాగమే.

దేవుడు మన రక్షకుడు అని చూపించడానికి మనము చెప్పే మూడవ విషయమేమనగా రక్షణ దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా వస్తుంది.

## దేవుని కుమారుడు

యేసు దేవుని కుమారుడు అని లూకా సువార్త పదే పదే ధృవీకరిస్తుంది. లూకా 1:32-35లో, ఆయన జననమును గూర్చిన దూత ప్రకటనలో వలె, కొనిసార్లు యేసు కుమారత్వము ఆయనను నరవతారియైన దేవునిగా గుర్తిస్తుంది. మరికొన్నిసార్లు, అది ఆయన అధికారమును ఉద్ఘాటిస్తుంది. దీనిని మనము లూకా 3:22లో ఆయన బాప్తిస్మము సమయములో, దేవుడు పరలోకము నుండి ఆయన ఆమోదమును తెలిపినప్పుడు, మరియు లూకా 9:35లో ఆయన రూపాంతర సమయములో, తన కుమారుని మాటలు వినుమని దేవుడు ప్రజలకు హెచ్చరించిన సందర్భములో చూస్తాము. ఇతర సమయాల్లో, లూకా 22:29లో ప్రభుభోజన సమయములోవలె దేవుని మెస్సీయత్వ రాజు పాత్రను ఇది సూచిస్తుంది.

యేసు దేవుని కుమారునిగా తెలియజేయు ఈ సూచనలన్నియు ఒక విషయాన్ని పంచుకుంటాయి: దేవుడు రక్షణను నెరవేర్చుచున్నది యేసు ద్వారానే అని అవన్నియు సూచిస్తున్నాయి. ప్రజల స్థానములో మరణించి, దేవుని రాజ్యమును భువికి తెచ్చుట ద్వారా శిక్ష నుండి తన ప్రజలను రక్షించుటకు పంపించబడిన దేవుని కుమారుడు యేసు.

కొన్నిసార్లు తండ్రి మనలను ద్వేషించే కోపపడు దేవుడు, మరియు యేసు మన కొరకు నిలువబడుటకు వచ్చిన ఆయన యొక్క నిజమైన తిరుగుబాటు కుమారుడు అని క్రైస్తవులు తప్పుగా భావిస్తారు. అయితే నిజమును మించినది ఏమియు లేదు. ఆయన తండ్రి తనను పంపించాడు గనుక యేసు మనలను రక్షించడానికి వచ్చాడు. అవును, యేసు నిజముగా మన రక్షకుడు. మరియు తండ్రి తీర్పు నుండి ఆయన మనలను నిజముగా రక్షిస్తాడు. కాని ఆయన తీసుకువచ్చే రక్షణ తండ్రి నుండి వస్తుందని అర్థము చేసుకోవడం చాలా క్లిష్టమైన విషయం. దేవుని కుమారునిగా, తండ్రి ఆజ్ఞాపించినదానినే

యేసు చేశాడు. దేవుని ప్రణాళికను నెరవేర్చడానికి ఆయన దేవుని శక్తిని ఉపయోగిస్తాడు. మరియు ఈ విధముగా, తండ్రియైన దేవుడు మన రక్షకుడు అని యేసు యొక్క రక్షణ కార్యము రుజువుపరుస్తుంది.

రక్షణను గూర్చిన లూకా వివరణను మరియు దేవునిని మన రక్షకునిగా ఇప్పటివరకు మనము చూశాము గనుక, లూకా సువార్తలోని మూడవ ప్రధాన అంశమును చూద్దాము: రక్షించబడిన వివిధ రకాలైన ప్రజలు.

## రక్షించబడిన ప్రజలు

యేసు దినాల్లో, సమాజములో అధికారము మరియు గౌరవము కలిగిన వారికి రక్షణ అనుగ్రహించియుంటే ఎవరును ఆశ్చర్యపడేవారు కాదు. దేవుని ధర్మశాస్త్రమునకు నిష్ఠగా కట్టుబడి ఉన్నవారిని ఎందుకు ఆయన రక్షించాడు అని ఎవరు ఆశ్చర్యపోయేవారు కాదు. యూదు సమాజము తృణీకరించిన ప్రజలను, కొంతమంది విఫలమగుటవలన దేవుడు ఆశీర్వాదాలను దాటవేసిన ప్రజలను ఆయన ఖండిస్తే ఎవరును ఆశ్చర్యపడేవారు కాదు. అయితే యేసు చేసినది అది కాదు. లూకా సువార్తలోని ప్రధాన అంశాల్లో ఒకటి ఏమనగా యేసు రక్షించిన ఆశ్చర్యకరమైన ప్రజలపై మరియు ఆయన వారికిచ్చిన ఘనత మరియు గౌరవముపై దృష్టి పెట్టుట.

> లూకా కథనాల్లో గుర్తించదగిన ఒక విషయమేమనగా చిన్నవారిపై, కడపటివారిపై మరియు తప్పిపోయిన వారిపై అతడు ఆసక్తి కలిగియుండుట మరియు వాస్తవానికి ఆయన ప్రధాన అంశాల్లో ఒకటి తిరోగమన అంశము. చిన్నవారు, కడపటివారు, మరియు నశించినవారు దేవుని రాజ్యములో మొదటివారు, అధికులు మరియు కనుగొనబడిన వారిగా ఉంటారు. లూకా సువార్త యొక్క నైతిక కోణముపై ఆసక్తి చూపుతున్నాడు. యేసు పరిచర్యలో ప్రశంసనీయముగా లేదా ధర్మవంతముగా కనిపించే విలక్షణమైన వాటిపై ఆయన ఆసక్తి చూపాడు కాబట్టి రెండు రచనలైన లూకా మరియు అపొస్తలుల కార్యములు రెండింటిలో మనము ఖచ్చితముగా చూచే విషయమేమిటంటే, బీదలపై, స్త్రీలు, రోగులు మరియు పెద్దలపై శ్రద్ధ. ఇలాంటి విషయాలపై ఇతర సువార్తల కంటే ఎక్కువగా లూకా/అపొస్తలుల కార్యములలోనే శ్రద్ధ వహించబడినది అని చెప్పుటలో ఎటువంట సందేహం లేదు. అంటే, యేసు యొక్క ఆశీర్వచనములను మనము చర్చించినప్పుడు, "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు" అని మత్తయి మాటలకు బదులుగా లూకా "దీనులైన వారు ధన్యులు" అని సులభంగా చెప్పాడు. ఇది లూకా యొక్క నిజమైన ఆసక్తి. ఆయన దీనిపై శ్రద్ధ చూపించాడు ఎందుకంటే యేసు ద్వారా విమోచన మాత్రమే కాదుగానీ న్యాయము కూడా వస్తుందని ఆయన నమ్మాడు. సమాజపు తప్పులను మరియు మానవుల తప్పులను యేసు సరిచేసిన తరువాత, యేసు లోకరక్షకుడు అని ఆయన ఉద్ఘాటించాలని ఆశించాడు. నీకు ఇష్టమైతే, ఆయన అందరికీ రక్షకుడు. నీవు ఉన్నతమైన వ్యక్తివైనా లేదా గొప్పవాడివైనా లేదా విద్యావంతుడవైనా, లేదా సమాజములో బాగా తెలిసిన వ్యక్తివైనా లేదా తక్కువలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తక్కువవాడిపైనా, యేసు అందరివాడు మరియు లూకా దానిని నొక్కి చెప్పాలని ఆశిస్తున్నాడు.

డా. బెన్ వితరింగ్టన్

ఈ పాఠములో మన ఉద్దేశాల కొరకు, అన్యులతో ఆరంభించి లూకా తరచుగా శ్రద్ధ చూపిన ఆశ్చర్యకరమైన నాలుగు రకాలైన వ్యక్తులపై మాత్రమే మన దృష్టిని పరిమితం చేద్దాము.

అన్యులను తుదకు దేవుని రాజ్యములోకి తీసుకురావడం మరియు దానిలోని రక్షణ మరియు ఆశీర్వాదాలను పొందడమును గూర్చి పాత నిబంధన మాట్లాడుతుంది. ఇశ్రాయేలు యొక్క దినాల్లో యూదులు పొందిన దేవుని రాజ్యపు ప్రాథమిక ఆశీర్వాదముల నుండి అన్యజనులు మినహాయించబడినట్లుగా వారిని తక్కువ చూపు చూశారు.

లూకా తన సువార్త వ్రాసే నాటికి, ప్రపంచమంతటిలోని క్రైస్తవ సంఘములో అధిక శాతం మారిన అన్యులే. చరిత్ర ద్వారా, అన్యజనులను ఆశ్చర్యకరముగా దీవించాలను ఆయన ఉద్దేశమును దేవుడు స్పష్టముగా చూపించాడు. ఈ పాఠములో మునుపు మనము చూచినట్లుగా, లూకా వ్రాయడానికిగల ఒక కారణము అన్యజనులు క్రైస్తవులగుట ద్వారా తప్పు చేయలేదని వారికి రూఢిపరచుట. కాబట్టి, ఆయన సువార్తయంతటా, పాత నిబంధన ఊహలు మరియు నిరీక్షణలు నెరవేర్పుగా, అన్యులకు రక్షణ విస్తరించబడిన ప్రదేశాలపై ఆయన దృష్టి పెట్టాడు.

ఉదాహరణకు, లూకా 2:10-14లో, దూత సంతోషకరమైన సువర్తమానమును “ప్రజలందరికీ” మరియు “మనుష్యులకు” ప్రకటించింది. యూదులను రక్షించుటకు ఇశ్రాయేలు నూతన రాజు జన్మించాడు అని చెప్పకుండా, దూత మరింత ప్రపంచ దృష్ట్యా మాట్లాడాడు. మరియు లూకా 2:32లో, “అన్యజనులకు బయలుపరచుటకు వెలుగుగా” శిశువైన యేసు ఉంటాడని సుమెయోను ప్రకటించాడు. మరియు బాప్తిస్మమిచ్చు యోహాను కథలో నాలుగు సువార్తలు యెషయా 40ని ఉల్లేఖించాయిగాని, లూకా మాత్రమే 3:6లోని ఉల్లేఖనములో “సకల శరీరులు దేవుని రక్షణ చూతురు” అను మాటలు చేర్చాడు.

యూదులు తమ శత్రువులుగా భావించిన సమరయులు రక్షించబడవచ్చని కూడా లూకా గుర్తించాడు. ఉదాహరణకు, లూకా 17:11-19లో, యేసు పదిమంది కుష్ఠురోగులను బాగుచేశాడు, కాని తిరిగి వచ్చి కృతజ్ఞత తెలిపిన ఆ ఒక వ్యక్తి సమరయుడు. లూకా 10:30-37లో కనిపించే మంచి సమరయుడి యొక్క ఉపమానమును కేవలము లూకా మాత్రమే నివేదించాడు, మరియు అందులో పొరుగువారిని ప్రేమించుటకు సమరయుడు మాదిరిగా ఉన్నాడు.

అంతేకాక, అన్యజనులు యేసును రక్షకునిగా అంగీకరించి ఆయన యెడల నిజమైన విశ్వాసమును కనుపరచిన సందర్భాలను లూకా నివేదించాడు. ఉదాహరణకు, లూకా 7:9లో, యేసు రోమా శతాధిపతిని గూర్చి చెప్పాడు:

ఇశ్రాయేలులోనైనను ఇంత గొప్ప విశ్వాసము నేను చూడలేదు (లూకా 7:9).

ఈ పాఠములో మనము మునుపు చూచినట్లుగా, లూకా యేసు యొక్క వంశావళిని ఆదాముతో మొదలుపెట్టాడు, ఇది యూదులను మరియు అన్యులను, ఆదాము యొక్క సంపూర్ణ జాతిని యేసు రక్షించడానికి వచ్చాడని సూచిస్తుంది.

లూకా సువార్తలో రక్షణను అందుకున్న ఆశ్చర్యకరమైన రెండవ రకపు ప్రజలు పాపులు. ఇప్పుడు, ప్రాముఖ్య కోణములో, మానవులందరూ పాపులే. అయితే యేసు దినాల్లో లూకా 7:36-50లో అనైతిక స్త్రీ, మరియు లూకా 19:1-9లో సుంకపు గుత్తదారుడైన జక్కయ్య వంటి కొంతమంది ఉన్నారు, వారి పాపాలు చాలా గొప్పవి మరియు బహిరంగముగా ఉన్నాయి గనుక వీరు యూదు సమాజము ద్వారా బహిష్కరించబడ్డారు. సుంకపు గుత్తదారులు తమ దేశస్థుల నుండి ప్రభుత్వము కోరని అధిక పన్నులను వసూలు చేస్తూ జీవనము సాగించేవారు గనుక వారందరూ పాపులే. అయితే యేసు వారిని కూడా రక్షించడానికి వచ్చాడు. విశ్వాసముతో మారుమనస్సు పొందిన వారందరికీ రక్షణ అనుగ్రహించాలని ఆయన ఆసక్తి కలిగియుండెను.

ఒక ఉదాహరణగా, లూకా 5:29-32లో ఈ కథను వినండి:

> లేవి, తన యింట ఆయనకు గొప్ప విందు చేసెను. సుంకరులును ఇతరులు అనేకులును వారితో కూడ భోజనమునకు కూర్చుండిరి. పరిసయ్యులును వారి శాస్త్రులును ఇది చూచి సుంకరులతోను పాపులతోను మీరేల తిని త్రాగుచున్నారని ఆయన శిష్యులమీద సణిగిరి. అందుకు యేసు, "రోగులకే గాని ఆరోగ్యముగలవారికి వైద్యుడక్కరలేదు. మారుమనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను" (లూకా 5:29-32).

లూకా సువార్తలో రక్షణను పొందుకున్న ఆశ్చర్యకరమైన మూడవ రకపు ప్రజలు స్త్రీలు. యేసు నివసించిన ప్రాచీన తూర్పు మధ్యధరా ప్రపంచములో, సమాజములో స్త్రీలకు అనేక హక్కులు లేవు మరియు వారికి అంత విలువ ఉండేదికాదు. అయితే యేసు వారికి రక్షణ తీసుకొచ్చిన విధానమును లూకా దృష్టించాడు. లూకా 8:41-53లో, యేసు యాయీరు కుమార్తెను మరియు పండ్రెండు సంవత్సరాలుగా రక్తస్రావము కలిగిన స్త్రీని స్వస్థపరచాడు. ఆయన విధవరాండ్ర యెడల కూడా కనికరము చూపించాడు, వీరికి ప్రాచీన పితృస్వామ్య సమాజములో సహాయము మరియు నిరీక్షణ ఉండేది కాదు. లూకా 7:11-17 మరియు 18:1-8 ఈ అవసరతలో ఉన్న ప్రజలపై యేసు ప్రేమ మరియు శ్రద్ధను ఉదహరిస్తున్నాయి.

స్త్రీల రక్షణను ఉద్ఘాటించిన లూకా యొక్క అత్యంత నాటకీయ బోధనా పద్ధతులలో ఒకటి అహంకార పురుష మత నాయకులతో వినయముగల స్త్రీలను వ్యత్యాసముగ చూపుట. ఉదాహరణకు, లూకా 13:14-15లో, సమాజ మందిరపు అధికారిని యేసు వేషధారి అని పిలచాడు, తరువాత వచనములోనే నడుము వంగిన స్త్రీని "అబ్రాహాము కుమార్తె" అని పిలచాడు. లూకా 7:37-50లో ఇదే విధమైన విరుద్ధతను మనము కనుగొంటాము, ఇక్కడ గర్వపడుతున్న పరిసయ్యుడైన సీమోనును ఖండించి అనైతిక స్త్రీ యొక్క ఆరాధనను అంగీకరించాడు.

దేవుని ప్రేమించుట అనగా ఏమిటో తెలియజేసే ఆయన అంతిమ ఉదాహరణ కొరకు, లూకా యేసు స్నేహితురాలైన మరియ కథను చెప్పాడు. లూకా 10:27లో, రెండు గొప్ప ఆజ్ఞలు దేవుని ప్రేమించుట మరియు పొరుగువారిని ప్రేమించుట అని యేసు బోధించాడు. తరువాత, 38-42 వచనాల్లో, దేవునిని ఎలా ప్రేమించాలో ప్రత్యేకముగా, ఆయన బోధనను వినయముతో ఆలకించుట ద్వారా మరియ

చూపించింది. పేతురు కాదు, యోహాను కాదు, మరియు ప్రత్యేకముగా యూదు నాయకత్వము కాదు, దైవభక్తికి స్త్రీ మాదిరిగా ఉంది.

చివరిగా, లూకా సువార్తలో రక్షణను పొందుకున్న ఆశ్చర్యకరమైన నాలుగవ రకపు ప్రజలు బీదలు. మరియ మరియు యోసేపు కుటుంబము బీదలు అని చూపిస్తూ లూకా తన సువార్తను ఆరంభించాడు. మనకు ఇది ఎలా తెలుసంటే లూకా 2:24లో, వారు దేవాలయముకు తెచ్చిన అర్పణ లేవీయకాండము 12:8లో బీదలను సూచించిన అర్పణ.

లూకా 12:13-21లో వెర్రివాడైన ధనవంతుడు, మరియు లూకా 16:19-31లో ధనవంతుడు మరియు లాజరు కథ వంటి ప్రదేశాల్లో యేసు బీదలను ఆదరించాడని కూడా లూకా చూపించాడు. మరియు మరొక్కసారి లూకా 4:18 వినండి, అక్కడ యేసు యెషయా 61:1 నుండి చదివాడు:

> ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను (లూకా 4:18).

ఈ సంఘటనను నివేదించినది కేవలము లూకా మాత్రమే. మరియు దీనిని యేసు యొక్క సంపూర్ణ పరిచర్యకు మాదిరిగా ఆయన చేర్చాడు. దేవుని రాజ్యమును తెచ్చుటలో భాగముగా రక్షణ సువర్తమానము బీదలకు ప్రకటించడం అనేది ఆయన అభిప్రాయం. సృష్టికర్తయైన దేవుడు సమాజము తృణీకరించిన వారిని సైతం రక్షించడానికి అవతరించాడు అని సూచించడానికి లూకా ప్రత్యేక శ్రద్ధ వహించాడు. యూదు సమాజములో అన్యులు, పాపులు, స్త్రీలు మరియు బీదలకు తక్కువ హక్కులు ఉండేవి మరియు దేవుని రాజ్యపు గొప్ప ఆశీర్వాదాలను వారసత్వంగా వారు పొందుతారని ఊహించలేదు. అయితే ఆ వ్యవస్థను యేసు తిరస్కరించాడు. ఆయనను రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించు ప్రతిఒక్కరికి ఆయన పూర్తి అంగీకారము మరియు అంతులేని ఆశీర్వాదాలను అందిస్తాడు.

> ఆయన దినములలో పాలస్తీనా దేశములోని త్రోసివేయబడిన ప్రజల గుంపులపై సువార్త రచయితలందరిలో లూకా ప్రత్యేక దృష్టి పెట్టాడు. ఆయన చాలాసార్లు పురుషుల కథనములను స్త్రీల కథనమలతో జత చేయడం మనము నిరంతం చూస్తాము, ఆయన ప్రత్యేక శ్రద్ధను సమరయులపై మరియు బీదలపై పెట్టుటను మనము తరచు చూస్తాము. ధనవంతుడు మరియు లాజరును గూర్చిన ఈ ఉపమానమును మనము ఉదాహరణగా చూస్తాము, ఇది లూకా సువార్తను సూచిస్తుంది, లూకా సువార్తలోనే కనిపిస్తుంది. మరియు మనము మంచి సమరయుడి ఉపమానము చూస్తాము, అది లూకా సువార్తలో మాత్రమే కనిపిస్తుంది. యేసు బోధనలోని ఈ కథనములు నజరేతులోని ఆయన ఆరంభ ఉపన్యాసములో సరిగా ఇముడుతాయి. అది ఈ విధముగా చెప్తుంది, నేను వచ్చాను, నేడు ఈ లేఖనము నెరవేరింది; బీదలకు, చెరలోనున్నవారికి మరియు నలిగినవారికి సువార్త ప్రకటించుటకు దేవుని ఆత్మ నామీద ఉంది. వారు విందులో పాల్గొంటున్నప్పుడు వారు కుంటివారిని అలాగే బీదవారిని కూడా ఆహ్వానించాలని యేసు తన శిష్యులకు చెప్పాడు. కాబట్టి యేసు అతి ప్రాముఖ్యమైన విషయాన్ని ఉదహరిస్తున్నాడు, దేవుని పోలికను కలిగిన ఇతర వ్యక్తులతో మన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంబంధములో, పౌలు చెప్పినట్లుగా మనము ఎంచుకొనతగినదానికంటే ఎక్కువగా మనము ఎంచుకొనకూడదు. కాని యేసు సమాజంలో ప్రతిదానిని కృపతో స్వీకరించినట్లు మనము చూడాలి. ఆ విధముగా చేయుమని ఆయన తన శిష్యులను పిలచాడు. మనము కూడా ఆ విధముగానే చేయాలి. వేశ్యలతో మరియు పాపులతో యేసు సమయము గడుపినందుకు ఎగతాళి చేయబడ్డాడు మరియు ఆయన స్పందించిన విధమేదనగా, నేను నీతిమంతుల కొరకు రాలేదుగాని పాపుల కొరకు వచ్చితిని. కనుక ఇది ఆనాటి సమాజంలో దేవుని ప్రజల యొక్క ప్రతి కోణముకు చేరుకోవాలనే లక్ష్యం యేసు పరిచర్యలో ప్రతిబింబించబడుట మాత్రమే కాదుగాని మనము నిజముగా ఎవరము, మన నిజమైన అవసరత ఏమిటి అనే విషయములను తెలుపు భావనగా కూడా ఉంది. మనందరమూ దేవుని కృపావసరతలో ఉన్నాము, సమాజములో మనకున్న స్థాయిని బట్టి లేదా మన మంచి కార్యములను బట్టి దేవుని కృపను మనము పొందలేము, గనుక దేవుని యెదుట మనందరము సమానులము మరియు ఒకరికొకరము దయగా ఉంటూ సహాయం చేసుకోవాలి ఎందుకంటే మనందరికీ ఒకే అవసరత ఉంది.

డా. గ్రెగ్ పెర్రీ

## ముగింపు

ఈ పాఠములో, లూకా సువార్తను దాని యొక్క రచయిత, వాస్తవిక పాఠకులు, వ్రాయబడిన సందర్భము; దాని ఆకృతి మరియు విషయ సూచిక; మరియు రక్షణను అంశమును కేంద్రముగా కలిగియున్న ప్రధాన అంశాల పరముగా దాని నేపథ్యమును పరిగణలోకి తీసుకొని అన్వేషించాము. లూకా సువార్తను చదువునప్పుడు ఈ ఆలోచనలను మనస్సులో ఉంచుకుంటే లూకా యొక్క అర్థమును మరింత బాగుగా తెలుకుంటాము, సంఘములో మరియు ప్రపంచములోని మన జీవితాల్లో దానిని అనువర్తించుకోవడానికి మరింత సిద్ధపడతాము.

లూకా సువార్త యేసును ప్రపంచముకు ప్రియ రక్షకునిగా భూలోకముకు వచ్చిన దేవుని యొక్క మహిమాన్వితమైన కుమారునిగా ప్రస్తుతిస్తుంది. జాతి, సంపద లేదా హోదాతో సంబంధము లేకుండా ఆయన అందరికీ దేవుని రక్షణ సువార్తను తెలియజేశాడు. యూదుల మెస్సీయను అనుసరించి ఆయన కాలములోని అన్య క్రైస్తవులు తప్పు చేయలేదని లూకా సువార్త వారికి నిశ్చయత కలిగించింది. ప్రతి యుగములోను అది వాస్తవమే. మొదటి శతాబ్దము నుండి కూడా, సంఘములో అధిక శాతం అన్యులే. మరియు మనమేమి పొరపాటు చేయలేదు. మరియు క్రీస్తు అనుచరులముగా, నిజమైన రక్షణను తెచ్చే సందేశం మాత్రమే మనకున్నదని ఎరిగి లోకములో ప్రతి ఒక్కరికి మారుమనస్సు మరియు విశ్వాసమును గూర్చిన సువార్తను ప్రకటించుట మన బాధ్యత.